స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 17 :: హైదరాబాద్ గురువారం 18-1-1962 :: 4 పేజీలు 7 నయాపైసలు

కేరళలో ఫిబ్రవరి 24 న పోలింగ్

త్రివేండ్రమ్, జనవరి 17: లోకసభకు పద్నెనిమిది మంది ప్రతినిధుల ఎన్నుకునేందుకు కేరళ రాష్ట్రంలోని 80 లక్షలకు పైబడిన ఓటర్లు ఫిబ్రవరి 24న తేదీన తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. 1952 లో తొలి జనరల్ ఎన్నికలు జరిగిన తర్వాత తిరువాన్కూర్ కొచ్చిన్ ప్రాంతంలో రెండు మార్లు మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ఈ రాష్ట్రి పునర్నిర్మాణానికిముందు మద్రాసు రాష్ట్రంలో భాగమైన మలబార్ 1960 లో జరిగిన మధ్యంతర ఎన్నికలలో పాల్గొన్నది. 1957లో జరిగిన రెండవ జనరల్ ఎన్నికలలో కేరళ రాష్ట్రి ఓటర్లు 75 14 లక్షలు. ఇప్పుడు ఓటర్ల సంఖ్య 80.02 లక్షలకు పెరిగింది.

చార్మినార్‌నుండి దూకి మరో ఆత్మహత్య

హైద్రాబాద్, జన 17

పోస్టు అండ్ టెలిగ్రాఫ్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కార్యాలయ ఉద్యోగి ఎస్. దేవదర్శనం ఈసాయంత్రం చార్‌మీనార్ నుండి క్రిందికిదూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

పదిరోజులక్రితం ఆచూకీతెలియని వ్యక్తి ఒకరు ఈవిధంగానే చార్‌మీనార్ మీదినుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు; తనతోపాటు అతను క్రిందనడిచే మరొకరిని గూడా పరలోకానికి వెంటతీసుకొని వెళ్లాడు. నేడు 70 అడుగుల ఎత్తుగల చార్‌మీనార్ బాల్కనీనుండి దేవదర్శనం ఆత్మహత్య చేసుకున్నాడు, ఇతనిది గుడివాడ తాలూకాలోని ఉజ్జల గ్రామం.

ముఖ్యమంత్రి ప్రభృతులచే నామినేషన్ పత్రాల దాఖల్

కొందరి భూదాహం తీర్చుటకు అడవుల బలి

జాతీయ ప్రయోజనాలదృష్ట్యాకూడదని అటవీశాఖ శతాబ్ద్యుత్సవాల నారంభిస్తూ శ్రీసచార్ హితవు

హైద్రాబాద్, జనవరి 17

జాతీయ ప్రయోజనాలను, అడవులలో నివసించువారి ప్రయోజనాలను కాదని, కొందరి భూదాహమును తీర్చు నిమిత్తం అడవులను బలిచేయుట తగదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీంసేన్‌సచార్ నేడిచట జూబ్లీ హాల్లో అటవీశాఖ శతాబ్ద్యుత్సవాల నారంభిస్తూ అన్నారు.

మైదాన భూములిండుండువారికి అడవులను కొట్టి భూములను యిచ్చుటకు బదులు వారికి యితరఉద్యోగాల నెన్నింటినో కల్పించవచ్చని, కానిఅడవుల్లో నివసించువారికి అట్టి ఉద్యోగాల అవకాశం తక్కువని శ్రీ సచార్ తెలిపారు.

వ్యవసాయానికి అడవులు వెన్నెముక. వరదల నివారణకు, భూసారపరిరక్షణకు, భూమి యెడారిగామారకుండుటకు అడవులెంతో సహాయపడతాయి. అంతే గాకుండ ఆహార పదార్థాలు, మేత, యితర ముడిపదార్థాలు కూడ అడవులవల్లలభిస్తాయి. జాతినిధియైన వన్యమృగాలకు అవి రక్షణకల్పిస్తాయి.

గత శతసంవత్సరాలలో అటవీశాఖ చేసినకృషిని గవర్నర్ ప్రశంసించారు. అడవులు యిపుడు శాస్త్రీయ పద్ధతిలో పెంచబడుచున్నవి. పేకు మొదలగు కలపచెట్లుగాక వాణిజ్యవృక్షాలు కూడ పెంచబడు చున్నవి. ద్వితీయ ప్రణాళికాంతానికి 49,000 ఎకరాల అటవీ ప్రాంతం శాస్త్రీయపద్ధతిక్రిందకు తేబడింది.

నెల్లూరు జిల్లా శ్రీహరికోటద్వీపం పయి నూరుసంవత్సరాల క్రితం మొట్టమొదట చవుకు మొక్క నాటబడింది. నాటినుండి శాస్త్రీయ పద్ధతిలో అడవులను పెంచుటప్రారంభమైందనవచ్చు. ఒక్క శ్రీహరికోట ద్వీపంనుండి నేడు 7,500 టన్నుల చవుకు కలప ఉత్పత్తి అగుచున్నది. ఏజెన్సీ ప్రాంతాలలో కాఫీ పంట కేంద్ర పథకాలక్రిందచేపట్ట బడింది.

భవిష్యత్తులో అటవీశాఖ చేయవలసిందెంతో వుందని శ్రీ సచార్ అన్నారు. అడవులను కొట్టివేసి పంట భూములుగా మార్చుట పట్ల గవర్నర్ వ్యతిరేకతనుకనబడుచున్నదని రాష్ట్రికేంద్ర ప్రభుత్వాలు అడవుల ప్రాముఖ్యతను యీమధ్య గమనించి వన మహోత్సవాల వారంభించినందుకు సంతృప్తిని ప్రకటించారు. అడవుల పరిరక్షణ ప్రాముఖ్యతను ప్రజలకుబోధించాలని ప్రభుత్వం అడవుల పరిరక్షణకు అధిక శ్రద్ధ వహించాలని శ్రీ సచార్ కోరారు.

అంతకుముందు వైస్ గార్డెన్‌లో జరిగిన మొక్కల నాటు ఉత్సవంలో గవర్నర్, వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీనెహ్రూ ఉత్సవాలు విజయంగా ముగియాలనికాంక్షిస్తూ సందేశాలంపారు.

శ్రీ ఎస్. కె. పాటిల్ అధ్యక్షోపన్యాసం

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఉత్సవాలకు అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం వ్యవసాయం చేయబడుచున్న 3600 లక్షల యెకరాలభూమి నుండి 500 లక్షల యెకరాలభూమిలో తిరిగి అడవులనభివృద్ధి పరచాలని శ్రీ పాటిల్ తెప్పారు.

మన దేశమందు చాలా అడవులను కొట్టి వ్యవసాయం చేయుట జరుగుచున్నది. ఇది మనదేశంచేసిన గొప్పతప్పిదం. దేశంలో 41 శాతం భూమిలో వ్యవసాయం జరుగుచున్నది. మిగతా 59 శాతం భూమి పర్వతాలు, నదులు అడవులు, నివాస ప్రాంతాలతో కూడియున్నది. మొత్తం భూమిలో కనీసం 33 శాతం అడవులుండాలి. కాని మన దేశంలో 22 శాతం భూమి మాత్రమే అడవులతో కూడియున్నది. కనుక కొంత వ్యవసాయ యోగ్య భూమిని అడవులుగా మార్చాల్సిన అవసరముందని శ్రీ పాటిల్ తెలిపారు 500 లక్షలయెకరాలను అడవులుగామార్చుటలో రైతులకిబ్బంది కలుగకుండా చూడాలని ఆయన కోరారు. బంజరు భూములను వ్యవసాయయోగ్యమైనదిగా మార్చిన పిదప కొంతభూమిని అడవులకై కేటాయించాలని శ్రీ పాటిల్ సూచించారు.

అవిభక్త మద్రాస్ రాష్ట్రములో అడవుల కన్సర్వేటర్‌ను 1956 లో నియమించుటతో శాస్త్రీయ అడవుల వద్ధతి ప్రారంభమయింది. ప్రస్తుతము నిర్వహింపబడుచున్న శతవార్షికోత్సవోద్దేశం ప్రజలకు అడవుల ప్రాముఖ్యమును వివరించుటే.

దేశంలో వివిధ నీటి పారుదల పథకాలక్రింద అడవుల పెంపకానికిప్రాధాన్యమునీయాలని శ్రీపాటిల్ కోరారు. కాలువలు, నదులు మొదలయినవాటి అడ్డులందు చెట్లను పెంచాలని ఆయన అన్నారు.

—...—

బర్మాప్రధానిరంగూన్ ప్రయాణం

కలకత్తా, జనవరి 17

నేపాల్ - భారతదేశాల అధికారికంగా దర్శించినమీదట బర్మాప్రధాని ఉను నేడు రంగూన్‌కు బర్మాఎయిర్‌వేస్ విమానములో వెళ్ళిపోయారు.

జనవరి 27 నుండి ఆకాశవాణి ఎన్నికల ప్రసారం

వివరాలచర్చకు జనవరి 23న పార్టీ ప్రతినిధులతో ఎన్నికల ప్రధానాధికారి సమావేశం

న్యూఢిల్లీ, జన 16

ఆకాశవాణినుండి ఎన్నికలప్రచార ప్రసారాల వివరాలను చర్చించేందుకై 6 రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రధానాధికారి జనవరి 23న సమావేశమవుతున్నారు.

జనవరి 27 న మొట్టమొదటి ఎన్నికల ప్రసారం జరుగవచ్చని భావించబడుచున్నది. రోజుకు 15 నిముషాల చొప్పున 20 రోజులకు మొత్తం 300 నిమిషాలు ఎన్నికలప్రచారార్థం కేంద్ర ఆకాశవాణి కేంద్రం కేటాయించింది. రాష్ట్రాలలో కూడ ఈ యేర్పాటు ఉంటుంది.

పార్లమెంటులో పార్టీల బలాలు ప్రస్తుతం నిలుపుచున్న అభ్యర్థులనుబట్టి ఆయాపార్టీలకు సమయం కేటాయించబడుతుందని ఎన్నికల ప్రధానాధికారి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ప్రజాసోషలిస్టుపార్టీ అన్ని పార్టీలకు సమాన సమయాన్ని కేటాయించాలని కోరిందట. పార్టీలబలాలపై సమయాన్ని కేటాయిస్తున్నందున కాంగ్రెసుకు 75 శాతం సమయం లభిస్తుంది.

స్వతంత్ర అభ్యర్థులకు మాత్రం ప్రచారావకాశం లభించదు.



రాష్ట్రి గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ శతాబ్ది ఉత్సవాలకు ఈనెల 17వ తేదీన జూబ్లీహాలులో ప్రారంభోత్సవము చేశారు ఈ కార్యక్రమానికి కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అధ్యక్షత వహించారు. రాష్ట్రి వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి గూడా ఈ చిత్రములో కలరు.

న్యూస్‌ప్రింటు సమాన పంపిణీ

కంట్రోలు ఉత్తర్వు జారీ

న్యూఢిల్లీ, జనవరి 17

భారతదేశంలో న్యూస్‌ప్రింటు సేకరణ, అమ్మకం, వాడకాలను క్రమబద్ధం చేయడానికి భారత ప్రభుత్వం న్యూస్ ప్రింటు కంట్రోలు ఉత్తర్వును జారీచేశారు. ఈ ఉత్తర్వు తత్క్షణమే అమలులోకి వస్తుంది. 1955 వ సంవత్సరం అత్యవసర వస్తువుల చట్టం రీత్యా ప్రభుత్వానికి సంక్రమించిన అధికారం మేరకు ఈ ఉత్తర్వు జారీచేశారు.

ఈ ఉత్తర్వుమేరకు దిగుమతి వ్యాపారులు మినహాగా ఎవరూ కూడా కంట్రోలరు అనుమతి లేనిదే న్యూస్‌ప్రింటును సేకరించరాదు. ఆ కంట్రోలరు ఎగుమతులు దిగుమతుల ఛీఫ్ కంట్రోలరు కావచ్చు, లేదా ఈ ఉత్తర్వు క్రింద అధికారాలను అమలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం నియమించే ఏ ఉద్యోగి అయినా కావచ్చు. కంట్రోలరు వద్దనుంచి అనుమతి లేనిదే ఏ వ్యాపారికూడా న్యూస్ ప్రింటును విక్రయించరాదు. న్యూస్ ప్రింటు వాడకంచార్లైనవారూ కూడా పైలైసెన్సింగు గడువులో కంట్రోలరు తడవతడవకూఅనుమతించిన న్యూస్‌ప్రింటు మొత్తాన్ని మించి, ఎక్కువ న్యూస్ ప్రింటును వాడుకచేయరాదు. వార్తా పత్రికలు, యితర పత్రికల సర్క్యులేషను పెరిగిన సందర్భంలో, ముందు పకులుగాని, ప్రచురణకర్తలుగాని దిగుమతి కంట్రోలు విధానం గురించి తడవ తడవకూ వెలువడే ప్రకటనల్లో అనుమతించే పరిమితికి తన రిజర్వు నిలవనుంచి వాడుకోవచ్చును.

వాడకంచార్లు మినహాగా న్యూస్ ప్రింటు నిలవగల ఏ వ్యక్తినైనా అట్టి నిలవలను ప్రభుత్వానికిగాని తదితరులకుగాని కంట్రోలరు నిర్ణయించిన ధరకు విక్రయించాలని ఉత్తర్వు చేయడానికి కంట్రోలరుకు అధికారమున్నది. అదే విధంగా కంట్రోలరు లిఖిత పూర్వక అనుమతి లేనిదే ఎవరికీ విక్రయించరాదనీ, సరుకు విడుదల చేయరాదనీ కూడా కంట్రోలరు ఉత్తర్వు చేయవచ్చును.

(నాల్గవ పేజీ చూడుడు)

...—

ఉత్తర సుమిత్రా విశ్వవిద్యాలయం

భారతీయ గ్రంథాల బహూకరణ

న్యూఢిల్లీ, జనవరి 17

ఉత్తర సుమిత్రా ప్రభుత్వ విశ్వవిద్యాలయానికి భారత ప్రభుత్వము 71 భారతీయ గ్రంథాలను బహూకరించింది. మెదాన్‌లోని భారత దౌత్య ప్రతినిధి అందజేసిన యీ గ్రంథాలను స్వీకరిస్తూ విశ్వవిద్యాలయ అధ్యక్షులు యీగ్రంథాలు బహూకరించి నందుకు భారతప్రభుత్వాన్ని అభినందించిభారత ఇండోనేషియాల మధ్య వర్ధిల్లుతున్న స్నేహ, సాంస్కృతిక సంబంధాలను గురించి ముచ్చటించారు.

హైద్రాబాద్‌నగరంలోను, జిల్లాల్లోను నామినేషన్‌ల హడావుడి

హైద్రాబాద్, జనవరి 17

నిన్నా ఇవాళ్ళ ఏకాదశి, ద్వాదశి అయినందున మంచి రోజులుగా భావించి రాష్ట్రి శాసనసభకు లోకసభకు పోటీచేసే పలువురు అభ్యర్థులు తమతమ నామినేషన్ పత్రాల దాఖల్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య కొడుమూరు నియోజక వర్గం నుండి రాష్ట్రి శాసన సభకు ఎన్నికకై కాంగ్రెస్ అభ్యర్థిగా నేడు తమ నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేశారు. కర్నూలు రెవెన్యూ డివిజనల్ ఆఫీసుకు ముఖ్యమంత్రి స్వయంగా వెళ్ళి తమ నామినేషన్ పత్రాన్ని పూర్తి చేసి ఇచ్చారు.

జనవరి 18 నుండి 20వ తేదీ వరకు నామినేషన్‌లకు గడువు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీశైలానికి వెళ్ళి మల్లికార్జునుని పూజించి నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేస్తామని నిన్న ఇక్కడ బయలుదేరేముందు చెప్పారు. రాష్ట్రి సమాచార శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి గూడా శ్రీశైలదేవుని దర్శించినపిదప గిద్దలూరు వెళ్ళి తమ నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేయవచ్చు.

నిన్న కావలినుండి లోకసభ సీటుకు కేంద్రమంత్రి బెజవాడ గోపాలరెడ్డి గుంటూరు లోకసభ నియోజక వర్గం నుండి కేంద్రరక్షణ ఉపమంత్రి రఘురామయ్య ఫిరంగిపురం నియోజక వర్గంనుండి శాసనసభకు ఆర్థిక మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి నామినేషన్ పత్రాల దాఖల్ చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డి రాయలసీమకు ఎన్నికల పర్యటనకై బయలుదేరేముందు నిన్ననోనేడో నామినేషన్ పత్రాన్ని అసెంబ్లీ సీటుకై దాఖల్ చేయగలమని చెప్పారు.

హైద్రాబాద్ నగరములో శ్రీ వాసుదేవనాయక్ (కాంగ్రెస్) ఎర్రం సత్యనారాయణ (కాం-డమ్మీ) కొత్తూరు సీతయ్య గుప్త (కాంగ్రెస్) రామారావు డోకె (కాం - డమ్మీ) సుదర్శన్‌సింగ్ ఇండిపెండెంట్ వీరభద్రరావు ఇండిపెండెంట్ కె. కిషోర్ దత్ స్వతంత్రపార్టీ ఎన్- నరసింగరావు ఇండిపెండెంట్ ఐ-ఎల్-ఎన్- శాస్త్రి స్వతంత్రపార్టీ నామినేషన్‌ల దాఖల్ చేశారు-

తాండూరులో అసెంబ్లీ సీటుకయిడి- కృష్ణారెడ్డి ఎల్లారెడ్డి నుండి కె- ఈశ్వరీబాయి రిపబ్లికన్ పార్టీ గన్నవరం సత్తెనపల్లి నియోజకవర్గాలనుండి శ్రీ పి- సుందరయ్య, వావిలాల గోపాల కృష్ణయ్య కూచిపూడి నుండి అనగాని భగవంతరావు (కాంగ్రెస్) నామినేషన్ పత్రాల్ దాఖల్ చేశారు- ఇంతవరకు రాష్ట్రిపు వివిధ ప్రాంతాలలో నాల్గు లోకసభస్థానాలకై 60 నామినేషన్‌లు దాఖల్ చేయబడినవి-

తెలంగాణ ఉపాధ్యాయుల పే స్కేళ్ల సమస్య

ప్రభుత్వం అలక్ష్యం చేసినందుకు తీవ్ర అసంతృప్తి ప్రకటన

హైద్రాబాద్, జనవరి 17

1958 పే కమిటీగాని 1961 పే రివిజనుగాని తెలంగాణ ఉపాధ్యాయుల జీతముల స్కేళ్ళను అభివృద్ధి చేయక, రాష్ట్రి ప్రభుత్వం యథాతథంగా ఉంచి అలక్ష్యము చేయుటపట్ల నేడు మహబూబియా బాలికల ఉన్నత పాఠశాలలో సమావేశమైన స్టేటు టీచర్స్‌యూనియన్ కౌన్సిలర్లు తీవ్రముగా విమర్శించారు.

ఈ సమావేశానికి సంఘపు అధ్యక్షులు శ్రీరాంచందర్ సింగ్ అధ్యక్షత వహించారు.

సంఘపు వార్షిక నివేదికను ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రామయ్య సమర్పించారు. విమ్మట జరిగిన ఎన్నికలలో శ్రీరాంచందర్ సింగ్ 1962 సంవత్సరానికి అధ్యక్షులుగ ఏకగ్రీకముగ ఎన్నుకోబడిరి. శ్రీ వామనరావు అంజుట్టి ప్రధాన కార్యదర్శిగ, శ్రీ సి. రామయ్య, శ్రీరామచంద్రారెడ్డి ఉపాధ్యక్షులుగ, శ్రీ జి. ముక్తారెడ్డి ఆసోసియేట్ ప్రెసిడెంట్‌గ, శ్రీఎన్. సుబ్రహ్మణ్యం, శ్రీకృష్ణారెడ్డి, శ్రీటి. లక్ష్మారెడ్డి కార్యదర్శులుగా, శ్రీ అబ్దుల్ మజీద్ ఆర్థిక కార్యదర్శిగ ఎన్నుకోబడ్డారు-

శ్రీ జి. ముక్తారెడ్డి తమ ప్రసంగములో ప్రభుత్వము జారీచేసిన మెర్జర్ స్కీములో తెలంగాణా ఉపాధ్యాయులు పే స్కేళ్ళను అలక్ష్యము చేసినందుకు తీవ్ర అసంతృప్తిని ప్రకటించారు. 1958 సంవత్సరపు ఫిక్సేషన్ స్టేటుమెంట్లు సుమారు 800 ఇంకా మంజూరు చేయబడనందుకు, సుమారు 700 మందికి పే స్కేళ్ళు లాభము లేనందుకు. 1961లో కూడ తెలంగాణ ఉపాధ్యాయుల ప్రసక్తి లేకపోవడం మిక్కిలి శోచనీయమన్నారు.

1948 హైద్రాబాదు పే అండ్ సర్వీసెస్ కమీషను రు. 100 కనీస వేతనముగ ప్రతిపాదించినదని శ్రీ వామన్‌రావు అందుట్టి సభ్యుల దృష్టికి తీసుకొని వచ్చారు. కొన్ని జిల్లాపరిషత్తులలో సమితులలో ఉపాధ్యాయుల పరిస్థితులు అధ్వాన్నముగా ఉన్నవనియు, నెలవేతనములు సకాలమున అందకపోవడము, తబాదిలాలు రాజకీయ ఒత్తిడిపై జరగడము శ్రీ కె. రామచంద్రారెడ్డి గర్జిస్తూ జిల్లా, సమితి స్థాయిలలోకూడ ఉపాధ్యాయుల సంక్షేమమునకై జాయింటు స్టాఫ్ కౌన్సిళ్ళు ఏర్పడడము అవసరమని సూచించారు. లోయర్ డివిజన్ క్లర్క్‌కు 80 రూపాయల నిర్ణయింపబడి అదే అర్హతగల ఉపాధ్యాయునికి రు. 71 నిర్ణయింపబడడము అన్యాయమైనదని మహబూబ్‌నగర్ ప్రతినిధి శ్రీ జానకిరాం వెలిబుచ్చారు. మెర్జరుకు సంబంధించిన అప్పనుకు సంబంధించిన ఆదేశము ఒక వారములోపుగ ఇవ్వబడగలదనియు, 1958 లో వలె బాయట్టి ఇంక్రిమెంటు కోసము ఎదురుచూసే సంఘద్రోహులను సభ్యులు హెచ్చరించారు. శ్రీ వాసరొద్దీన్ అన్సారి, ఎం. ఏ, ఎం. ఎస్. సి. యోగ్యతలుగల ఉపాధ్యాయుల వేతనములు నిరాశా జనకముగా ఉన్నవన్నారు. కరీంనగర్ ప్రతినిధి శ్రీ ఇ. వి. రత్నయ్య సమర్థించారు.

కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం కృతజ్ఞతా వందనములర్పించారు.

ముఖ్యమంత్రివద్దకు రాయబారం

రేపటి రోజు రాష్ట్రి ఉపాధ్యాయ సంఘము 16000ఉపాధ్యాయ దస్కత్తులతో తెలంగాణ ఉపాధ్యాయుల సమస్యలను సంబంధించిన మహజరు రాష్ట్రి ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యకు సమర్పించుచున్నది.

.....

డొమినికన్ రిపబ్లిక్‌లో సూత్న ప్రభుత్వం

ప్రెసిడెంటు బాలాగేర్ పరిపాలన రద్దు

శాంతోడొమింగో (డొమినికన్ రిపబ్లిక్), జన 17

డొమినికన్ రిపబ్లిక్‌లో ప్రెసిడెంట్ జాక్విన్ బాలాగేర్ నాయకత్వాన గల ప్రభుత్వాన్ని దింపివేసి కొత్త సివిల్-మిలిటరీ ప్రభుత్వం ఏర్పడినట్లు తెలిసింది. పాత ప్రభుత్వంలో ఒక్కయ మాత్రమే యీ కొత్త ప్రభుత్వంలో చేర్చుకోబడ్డారట.

ప్రెసిడెంట్ బాలాగేర్ పదిహేను దినాల క్రితమే దేశ పరిపాలన చేపట్టాడు. అతడు గతరాత్రి రాజీనామా ఇవ్వడంతో కొత్తప్రభుత్వం ఏర్పడింది. జెనరలిస్సిమో రాఫేల్ ట్రుజిలో హత్య అనంతరం (ట్రుజిలో 31సంవత్సరాలు నియంతగా పాలించాడు) బాలాగేర్ ప్రెసిడెంటుగా ప్రకటించుకున్నాడు. ఇటీవలగా అతడు యీ యేడాది మే18న జరుపదలిచిన ఎన్నికలు డిసెంబరుకు వాయిదా వేస్తూ ప్రకటించాడు.

...—

విశాఖపట్టణం రేవు

అదనపు బెర్తుల నిర్మాణానికి శంకుస్థాపన

విశాఖపట్టణం, జన 17

విశాఖపట్టణం రేవులో నాలుగు అదనపు బెర్తులకు మరియు లైటరేజి స్కీముకు కేంద్రరవాణా కమ్యూనికేషన్స్ మంత్రి డా॥ సుబ్బరాయన్ నేటి సాయంత్రం శంకుస్థాపన చేశారు ఈ స్కీము రు. 315 14 లక్షల వ్యయముతో కూడుకున్నది.

ఒరిస్సా ముడి ఇనుము ప్రాజెక్టు మరియు జపాన్‌కు ముడిఇనుము ఎగుమతి ఒప్పందంలో భాగంగా ఈస్కీము చేపట్టబడుతుంది.

బ్యాలెట్ పత్రాలకై 700 టన్నుల కాగితం వినియోగం

ఎన్నికల ఏర్పాట్లపై శ్రీసుందరం వివరణ

న్యూఢిల్లీ, జనవరి 17

దేశము మొత్తము మీదగల 210 మిలియన్ల ఓటర్లు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు మార్కింగ్ పద్ధతి ప్రకారముఓటుచేసేందుకు 2బ్యాలెట్ పత్రాలు ఒక్కరికి అవసరము. కావున 700 టన్నుల కాగితము వినియోగించబడి రాష్ట్రాల్లోను కేంద్రపరిపాలనలోను ఉన్న ప్రభుత్వ ముద్రణాలయాల్లో బ్యాలెట్ పత్రాలు (420 మిలియన్లు) ముద్రింపబడుతున్నాయి. పోలింగ్ తేదీకి వారము రోజులు ముందుగానే ఇవి అందజేయబడుతాయి. ఈ బ్యాలట్ పత్రాలు వీలున్నంతవరకు ప్రాంతీయ భాషల్లో నేముద్రింపబడుతున్నాయన్నారు.

ఎన్నికల ఏర్పాట్లను గురించి ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరము నేడు విలేఖరులతో మాట్లాడుతూ పైవివరాలు అందజేశారు. మార్కింగ్ పద్ధతి అందుబాటులో లేని మారుమూల నియోజకవర్గాలలో ఎక్కడో తప్ప అన్ని నియోజకవర్గాల్లోనూ అమలు జరుగుతుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వ యంత్రాంగము ఎన్నికల ప్రచారానికి వినియోగింపబడదనిఇప్పటికి 7-8 రాష్ట్రాలు ప్రకటించినట్లు ఆయన తెలియ జేశారు.

ఎన్నికల డ్యూటిమీద పనిచేసే కేంద్ర రాష్ట్రి ప్రభుత్వాల సిబ్బంది దాదాపు 10 లక్షల మంది ఉంటారని 2 లక్షల 40 వేల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు అవుతున్నాయనీ ప్రతి స్టేషనుకు ఒక పోలీసు, ఒక హోంగార్డు తప్పక ఇవ్వబడుతారనీ శ్రీసుందరం వెల్లడించారు. పోలీసు బలగము తగినంత లేనందుననే ఎన్నికలు పూర్తిగా జరిపించేందుకు వారం - పది రోజులు వ్యవధి తీసుకోబడు తున్నట్లాయన పేర్కొన్నారు.

మార్చి 3వ తేదీకి ఫలితాలన్నీ పూర్తిగా వెల్లడించబడగలవని ఛీఫ్ ఎన్నికల కమీషనర్ నేడు తెలిపారు. మొత్తము పోలింగ్ పూర్తయిన తరువాతనే ఫలితాలు వెల్లడి కావాలని అన్ని రాజకీయ పక్షాలూ యీసారి అంగీకరించాయట.

జర్నలిస్టులకు రెండవ వేతన నిర్ణాయకసంఘం

వెంటనే నియమించాలని ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తీర్మానం

బెంగుళూరు, జన 17

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం జనవరి 14, 16 తేదీలలో ఇచట జరిగింది.

జర్నలిస్టులకై యేమాత్రంజాప్యం చేయకుండా రెండవ వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించాలని ఈ సమావేశం తీర్మానించింది. ఫిబ్రవరి 10 ని రెండవ వేతన నిర్ణాయకసంఘ అభ్యర్థన దినంగా జరుపాలని అన్ని రాష్ట్రి శాఖలు కోరబడినవి.

వార్తాపత్రికల నిర్వాహకులు పోటీపడి ధరలను తగ్గించుటపట్ల కౌన్సిల్ తీవ్రనిరసనను తెలుపుతూ "పుటలను బట్టి ధర" షెడ్యూలును అమలు జరుపాలని మరోతీర్మానం చేయబడింది

...—

మరి కొందరు జనసంఘ అభ్యర్థులు

విజయవాడ, జన 17

భారతీయ జనసంఘ ఆంధ్రప్రదేశ్ శాఖ మరోసారి తమ అభ్యర్థుల జాబితానుప్రకటించింది దానిప్రకారం ఈ దిగువ నియోజకవర్గాలనుండిపోటీచేసేవారు వీరు:

పాలకిర్తి కోటయ్య [కావలి], రుద్రరాజు శ్రీరాములురావు [ఉదయగిరి], టి.యస్. బాగన్న [వేపంజరి], కోనేరు రంగారావు [గుడివాడ], గాండ్ర సుబ్బారెడ్డి [వేంసూర్], అడపు దక్షయ్య రిజర్వుడు [జనగామ], చాంద మార్కండేయులు [ధర్మసాగరం], దుబ్బాయ్‌వీరస్వామి రిజర్వుడు [పర్కాల], కె. ఎమ్. శివలింగం [హైదరాబాదు తూర్పు], ఓంప్రకాశ్ [బెజ్‌వాలా [హైదరాబాదు హైకోర్టు], ఎ. రాధాకృష్ణమూర్తి [సికింద్రాబాదు సిటీ], డా॥ ఎల్. వి. ఎస్. [లోకసభ హైదరాబాదు], సబ్బిరంగనాయకులు [మాడుగుల.]

గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

భవనాలకై సమూనా ప్రణాళిక

న్యూఢిల్లీ, జనవరి 17

సమాజవికాస కార్యక్రమం క్రింద గ్రామ ప్రాంతాలలో నిర్మించవలసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలకు ఒకనమూనా ప్రణాళికను భారత ప్రభుత్వం ఇటీవల నియమించిన ఆరోగ్య కేంద్రాల భవనాల సంఘం తయారుచేసింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి లోతట్టు వైశాల్యం కలుపుకుని మొత్తం 170.88 చదరపు మీటర్లు వుండాలని సిఫార్సు చేశారు. కేంద్ర గృహాలు. సప్లయిల మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ భవననిర్మాణ సంస్థ యీనివేదికను సచురించింది.

కాంగ్రెసు కేప్రజలంతా ఓటు వేయాలి

మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు ధేబర్ అభ్యర్థన

హైద్రాబాద్, జనవరి 19

ఫిబ్రవరి నెలలో దేశ వ్యాప్తంగా జరుగనున్న ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ నేబలపరచాలని ఈసాయంత్రం హుస్మత్‌గంజ్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ధేబర్ కోరారు.

ఎ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు అనివార్య కారణాలవల్ల రాజాలనందున సభకు పండిత్ వినాయకరావు విద్యాలంకార్ అధ్యక్షత వహించారు.

డాక్టర్ జి- ఎస్. మేల్కోటే, మంత్రిణి నూసూమా బేగం, వాసుదేవనాయక్, కె. సీతయ్యగుప్త, వి- బి- రాజు తదితరులు ఈ సభకు హాజరయినారు.

శ్రీ ధేబర్ తమ ప్రసంగంలో కాంగ్రెసు సంస్థ గత 75 సంవత్సరాలుగా చేసిన ప్రజాసేవను వివరించారు. వివిధ సమస్యల నిర్మాణాత్మకముగా ఎలా పరిష్కరిస్తున్నదీ వివరించారు. కాంగ్రెసుఒక్కటే దేశప్రజల ముందుకు నడిపి సంక్షేమ రాజ్యాన్ని సాధింగగలదన్నారు.

భారతదేశం ఆర్థిక రంగంలో ప్రస్తుతం విప్లవాన్ని శాంతియుతంగా సాధిస్తున్నదని ఇట్టి శాంతియుత విప్లవాలలో కమ్యూనిస్టు మిత్రులకు విశ్వాసం ఉండదని ధేబర్ అన్నారు. ఇంకా నిరుద్యోగ పరిష్కారానికి చాలా చేయాల్సి ఉన్నదన్నారు. స్వతంత్రపార్టీ రాజులు మహారాజులు, జాగీర్దార్ లపార్టీ అని విమర్శించారు జనసంఘం ముస్లింలీగ్ తదితర పార్టీల విధానాలు లోపభూయిష్టమైనవని చెప్పారు-

పండిత్ వినాయకరావు విద్యాలంకార్ గూడా తమ అధ్యక్ష ప్రసంగంలో ధేబర్ ఉపన్యాస అంశాల బలపరుస్తూ కాంగ్రెస్‌కే ప్రజలు ఓటు వేయాలని కోరారు, రేపు ధేబర్ సూర్యాపేట వెళ్ళుతున్నారు కాంగ్రెస్ ప్రచారానికి అక్కడి నుండి కొత్తగూడెం గన్నవరం వెళ్లుతారు-

.....

జనవరి 18న ఉదయం 9 గంటలకు గోషామహాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘపు అధ్యర్యమున ఎం. ఏ. బి. యెడ్, ఎం. ఎస్. బి. యెడ్. ఉపాధ్యాయుల కన్వెన్షను జరుగును.

గిజెంగా బర్తరఫ్

లియోపాల్డ్‌విల్, జన 17

కాంగోఉపప్రధానిగా నియమింపబడి ఇన్నాళ్ళూ సహాయ నిరాకరణజరుపుతూవచ్చిఇప్పుడు గృహ నిర్బంధంలో ఉన్న ఆంటోనీ గిజెంగా ఇకఎంతమాత్రం కాంగో ప్రభుత్వ సభ్యుడుకాడని గతరాత్రికాంగో ప్రధానిఅదౌలా ప్రకటించాడు.

ఓరియంటేల్ రాష్ట్రములోగిజెంగా మీద కోర్టులో కేసుకూడా ప్రారంభమైనట్లు అదౌలా విలేఖరులకు తెలిపాడు. ఓరియంటేల్ రాష్ట్రఅధ్యక్షుడు సిమన్‌లోనలా యీవారంలోఓరియంటేల్ రాష్ట్రంలోను స్టేన్‌లివిల్‌లోను రక్తపాతానికి గిజెంగాయే కారణమన్నాడు. స్టేన్లివిల్‌లోని ఉద్రిక్త జన సమూహాలు గిజెంగాపై దాడిచేసి ఆతనిని హతమార్చకుండా గృహ నిర్బంధంలోఉంచినట్లాతడు తెలిపాడు.

కొత్తపల్లిలో అగ్ని ప్రమాదం

ఒక స్త్రీ మృతి

(మా విలేఖరి)

నిజామాబాదు, జన 17

ఆర్మూరుతాలూకాలోనున్న కొత్తపల్లి గ్రామములో అగ్ని ప్రమాదంచే ఒక స్త్రీ మరణించినదనీ ఇద్దరి స్థితి ప్రమాదకరముగా ఉన్నదనీ సమాచార మందినది. ఈ ఇద్దరి స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రి (జాలుకొండ)లో చేర్చినారు.

ఆదిలాబాదు నుండి హైదరాబాదు ప్రయాణంచేస్తున్న డీలక్స్ బస్సు ఈ నెల 16వ తేదీ ఉదయము కరీంఘాటుపై ఒక చెట్టుకు ఢీకొన్నది. ఈ బస్సులో ప్రయాణం చేస్తున్న ముగ్గురికి గాయాలు తగిలినాయి. నిర్మల్ బస్సు డిపోకు ఈ విషయం తెలిసిన వెంటనే వేరే బస్సు పంపబడినది.

నిజామాబాదు జిల్లాలో

స్వతంత్రులు

నిజామాబాద్ జిల్లాలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ దిగువ స్వతంత్రఅభ్యర్థులు పోటీచేయుచున్నారని తెలుస్తున్నది:

ఆర్మూరు నియోజకవర్గమునకు శ్రీ రాజా మన్ మోహన్ రెడ్డి (అంకాపూర్) బోధన్ నియోజకవర్గమునకు శ్రీ ఎం. రాంగోపాల్ రెడ్డి, జుక్కల్ నియోజకవర్గమునకు శ్రీ మాణిక్యేశ్వర్ రావు, నిజామాబాదు నియోజకవర్గమునకు శ్రీ హరినారాయణ, కామారెడ్డి నియోజకవర్గమునకు శ్రీ అన్నారెడ్డి. నిజామాబాదు పార్లమెంటు నియోజకవర్గమునకు శ్రీ ఎం. నారాయణరెడ్డి.

...—

నగర బహిరంగ సభలో అజయ ఘోష్‌కు శ్రద్ధాంజలి

హైదరాబాదు, జనవరి 17

నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో అజయఘోష్ మృతిపట్ల ఒకసంతాపసభ జరిగి శ్రద్ధాంజలి ఘటించారు.

రాష్ట్ర అసెంబ్లీ కాంగ్రెసుసభ్యుడు శ్రీ వాసుదేవనాయక్ సభకుఅధ్యక్షత వహించారు. శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ (ఎం.పి. కాంగ్రెసు), డాక్టర్ రాజ్ బహద్దూర్ గౌడ్ (ఎం.పి కమ్యూనిస్టు), సియాసత్ పత్రికాసంపాదకుడు శ్రీ అబిదలీఖాన్ ఈసందర్భముగా మాట్లాడారు.

అజయ్‌ఘోష్ హఠాన్మృతి పట్ల విచారాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబానికి హృదయపూర్వక సానుభూతిని తెలుపుతూ తీర్మానంచేయబడింది.

——

నామినేషన్‌ల అధ్యాయం ప్రారంభం

హైదరాబాద్, జనవరి 17

ఇప్పటివరకు ఇద్దరు రాష్ట్ర మంత్రులు రిటర్నింగ్ ఆఫీసర్లముందు నామినేషన్ పత్రాల దాఖల్ చేశారు. పత్తర్‌ఘట్టి రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద సాంఘిక సంక్షేమ మంత్రిణి మాసూమా బేగం దేవాదాయ సహకార శాఖామంత్రి కల్లూరి చంద్రమౌళి నిన్న వేమూరు నియోజకవర్గములోను తమ నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేశారు. మొన్నటినుండి నామినేషన్ పత్రాల దాఖల్ చేయడం ప్రారంభమైనది. హైదరాబాద్ నగరంలో యాఖూత్‌పూరా మలక్‌పేట నియోజకవర్గాలనుండి ముగ్గురుఇండిపెండెంట్లు నామినేషన్ పత్రాల దాఖల్ చేశారు. ఈనెల 20 వరకు నామినేషన్‌లఅధ్యాయం ముగుస్తుంది.

ప్లవ సం॥ పుష్య శు॥ త్రయోదశి రా 8-56 మృగశిర ప॥ 1-8 రాత్ర 10-6 మొ: 11-48 వరకు (శాలివాహన శకము: 28-10-1883) 18-1-1962 గురువారము

" ఆయుగంబులు నాల్గు
మహాయుగంబు నాఁగఁ
జనుఁ దత్సహస్రంబు
నలువ పగలు దాని
కొలఁదియ రేయును
దీని నెఱుఁగు ప్రౌఢ
జనములు సుమ్మహో
రాత్ర విదులు."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

18 జనవరి 1962

గురువారము

స్వతంత్ర పార్టీ రాజకీయాలు

—(o)—

మూడవ సాధారణ యెన్నికలకొరకు యీవారము నామినేషన్ పత్రాలు దాఖలుచేయుట జరుగుచున్నది. వివిధ రాజకీయపక్షాల అభ్యర్థులు తమ తమనామినేషన్ పత్రాలను దాఖలు చేయుచున్నారు. స్వతంత్ర పార్టీ పక్షాన వివిధరాష్ట్రాలలో కొందరు మహారథులు పోటీ జేయుచున్నారు. ఎన్ని ప్రయత్నాలను గావించి నప్పటికిని, యెటువంటి అవకాశవాద పద్ధతిని అవలంబించుటకు వెనుకాడ నప్పటికిని స్వతంత్రపార్టీ తగిన సంఖ్యలో యేరాష్ట్రములోను అభ్యర్థులను నిలబెట్టలేక పోవుచున్నది. డబ్బును విరజిమ్ముట వలన, హెలికాప్టర్ల ఉపయోగము వలన, అపవిత్రమైన బాంధవ్యములవలన స్వతంత్రపార్టీ అనుకున్నంత ప్రయోజనము సాధించ లేకపోయినది.

పంజాబ్‌లో అకాలీపార్టీతో పొత్తు, రాజస్థాన్ మొదలైన ప్రదేశాలలో జనసంఘము హిందూ మహాసభ వంటి సంస్థలతోయెన్నికలసంబంధము, దక్షిణములో ద్రవిడ మున్నేత్ర కజగంవంటి సంస్థలతో వియ్యమొందుటకు ప్రయత్నాలు, తుట్టతుదకు శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలా చార్యులవారు బహుపర్యాయములు బహువేదికలనుండి తమకు ప్రథమ శత్రువని ప్రకటించిన కమ్యూనిస్టు పార్టీతో చుట్టరికము చేసికొనుట మొదలైన కార్యకలాపాలు స్వతంత్రపార్టీ రాజకీయాల ప్రత్యేకతయై యున్నవి. ఇన్ని ప్రయత్నాలు గావించి, ఇన్ని పట్లుపడి, ఇన్ని వేషాలు వేసి, ఇన్ని అవతారాలు దాల్చినప్పటికిని ఆచార్యులవారి స్వతంత్ర పార్టీ అఖిలభారత స్థాయిని పొందలేక పోయినది.

స్వతంత్రపార్టీ కొంతకాలము నుండి యెంత ఆర్భాటము గావించి నప్పటికిని ఆచార్యులవారు చాణక్యనీతిని అవలంబించుటలో యెంతమాత్రము వెనుకాడక పోయినప్పటికిని, ప్రజల ఆదరాభిమానాలను యీపార్టీ ఆపంతయును చూరగొనలేక పోయినది. ఇందుకు కారణము యీపార్టీ ప్రజలపార్టీ గాకపోవుటయే; ప్రజలతేనుముతో యీపార్టీకి యేమాత్రముసంబంధము లేకపోవుటయే. మాజీసంస్థానాధీశ్వరులు,జమీందారులు,కోటీశ్వరులు అన్ని రంగాలలో విశృంఖలముగా వ్యవహరించుటకు అవసరమైన అవకాశాలను కల్పించుట యీపార్టీయొక్కముఖ్యాశయము. తినతిండి, కట్టబట్ట, నిలువనీడ లేని అసంఖ్యాకులైన నిరుపేదల క్షేమానికి స్వతంత్ర పార్టీ శబ్దకోశములో స్థానము లేదు. ఈపార్టీకి ప్రణాళికలు అవసరములేదు; పన్నులు అవసరములేదు, సాధారణ ప్రజానీకానికి మేలు కలిగించు కార్యక్రమాలు అవసరములేదు. కోటీశ్వరుల యొక్కయు, మాజీ సంస్థానాధీశ్వరుల యొక్కయు, వారి అడుగులకు మడుగులొత్తు కొందరు వ్యక్తుల యొక్కయు, ఇంగ్లీషు పరిపాలనలో గొప్ప స్థానాలను అలంకరించిన కొందరి మేధావుల యొక్కయు శేయస్సుకు పాటుపడుటయే స్వతంత్రపార్టీ ఆశయమని మరొకపర్యాయము యీ యెన్నికల రంగమున వారిపక్షాన ప్రవేశించుచున్న అభ్యర్థులు ఋజువు చేయుచున్నారు.

భారతదేశానికి స్వరాజ్య సంపాదనయొక్క ప్రధాన ఆశయము నిరుపేదల అభ్యుదయమేనని గాంధీజీ బహుపర్యాయములు ఉద్ఘాటించి యుండిరి; లక్ష్యసిద్ధికి ఆశయశుద్ధి గూడ అత్యవసరమని గాంధీజీ ఆదేశించి యుండిరి. కాని గాంధీజీకి మిక్కిలి సన్నిహితులైన అనుచరులని ప్రసిద్ధిగాంచిన ఆచార్యులవారు యీ రెండు ఆశయాలకు తిలోదకాలను విడుచుట గమనించదగిన విశేషము. ఎన్ని బస్తాల రూపాయలను క్రుమ్మరించినను, యెందరు రాజాధిరాజులను, లక్ష్మీపుత్రులను కూడగట్టుకొనినను, విమానాలలో హెలికాప్టరులలో వీధులయందు ఊరేగినను, స్వతంత్రపార్టీ ప్రజల విశ్వాసమునకు పాత్రముకాజాలదు. ఆచార్యులవారి మేధాశక్తి యెంత సునిశితమైనను, యిందుకుమాత్రము ఉపకరించజాలదు. గడచిన పదునాలుగు సంవత్సరాలలో జరిగిన చరిత్రను యెవరును విస్మరింపజాలరు. ప్రజాస్వామ్య యుతమైన విధానాలను అనుసరించి, ప్రణాళికాబద్ధమైన ప్రగతిని సాధించుటకు దేశములో జరుగుచున్న ప్రహ్మాండమైన కృషిని అడ్డగించి, చరిత్ర ప్రగతిని నిరోధించుట సాధ్యము కాజాలదు. ఈ యెన్నికలలో స్వతంత్రపార్టీ నాయకులకు ప్రజలు యీ గుణపాఠము మరచిపోకుండునట్లుగా నేర్పగలరని ఆశించుచున్నాము.

...—

ఖిలాయ్‌ఉక్కు కర్మాగారం

ఉత్పత్తి విధానాల కంట్రోలుకు అణుశక్తి వినియోగం

న్యూఢిల్లీ, జన 17

ఖిలాయ్ ఉక్కు కర్మాగారములో అనేక ఉత్పత్తి విధానాలు కంట్రోలు చెయ్యడానికి ప్రస్తుతం రేడియోధార్మికశక్తిగల ఐసోటోపులు వినియోగిస్తున్నారు. ఈ కర్మాగారంలో రేడియో ధార్మిక శక్తిగల ఐసోటోపుల వినియోగానికి సంబంధించిన నవీన పరికరాలు ఇతర సాధనాలతో ఒక పరిశోధనాలయం పనిచేస్తున్నది.

...—

భారతదేశంలో ముడిఇనుము ఉత్పత్తి

న్యూఢిల్లీ, జన 17

1961 నవంబరులో భారతదేశంలో ఇనుపఖనిజం 1129 వేల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయింది. 1961 జనవరినుండి నవంబర్ నెలవరకు కలుపుకుంటే ఉత్పత్తి అయిన ముడిఇనుము 10918 వేల మెట్రిక్ టన్నులు.

కలిసి కట్టుగా కృషిచేసి కాంగ్రెసును గెల్పించండి

నిర్మల్, బోత్ నియోజక వర్గాలలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఉద్బోధ

(మా ప్రత్యేక విలేఖరి) నిర్మల్, జనవరి 17

అంతర్విభేదాలను విస్మరించి కట్టుగా పనిచేసి కాంగ్రెసును గెలిపించగలరని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి నిన్న నిర్మల్ తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సభలోచెప్పారు.

స్థానిక కాంగ్రెసు కార్యాలయములో కార్యకర్తల సమావేశము జరిగినది. నిర్మల్ నియోజకవర్గపు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నర్సారెడ్డి స్వాగతోపన్యాసమిచ్చారు.

శ్రీరంగారావు పల్సికర్ (ఆదిలాబాద్ జిల్లాపరిషత్తు అధ్యక్షులు) ప్రసంగిస్తూ కాంగ్రెసు సంస్థ 70 సంవత్సరములనుండి సేవచేస్తూ వస్తున్నదనీ, మనమందరము ప్రజాస్వామ్యరాజ్యాంగమును బలపత్తరము చేయవలయుననీ కాంగ్రెసును గెలిపించుట ముఖ్యమనీ చెప్పారు. గ్రూపు విభేదాలను జ్ఞప్తికి తెచ్చుకొనరాదనీ, ఐకమత్యముతో పనిచేసి కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలయుననీ ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెసు మొత్తము స్థానాలను గెల్చుకొని తీరుతుందనీ ఆయన ఆశించారు.

బాల్కొండ అభ్యర్థి శ్రీ జి. రాజారాం ఉపన్యసిస్తూ కాంగ్రెసు టికెట్టు దొరకలేదని అసంతృప్తి చెందక వచ్చే ఎన్నికలలో గట్టిగా పని చేయవలయుననీ కార్యకర్తలను కోరారు.

శ్రీరామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈజిల్లాలో కాంగ్రెసుకుఅన్నిస్థానాల్లో గెలుపు ఖాయమనీ మనమందరము సమష్టిగా కృషిచేసి హైకమాండు నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించవలయుననీ ఉద్ఘాటించారు. కాంగ్రెసులో గ్రూపు తత్వాలున్నాయ్. కాని మనకు వ్యతిరేక పార్టీతో పోటీ వచ్చినప్పుడు ఐకమత్యము చూపి ఓడించవలెనని ఆయన పేర్కొన్నారు.

నేడు దేశములో కమ్యూనిస్టుపార్టీ దినదినము క్షీణిస్తున్నదనీ, దేశక్షేమ దృష్టి దానికి లేదనీ చైనా, రష్యా విధానాలపై అదినడుస్తున్నదనీమంత్రి పేర్కొన్నారు.

బోత్ నియోజకవర్గం

బోత్ నియోజకవర్గములో నున్న ఇచ్చోడా, సోనాలా, బోత్ గ్రామాలలో మొన్నజరిగినబహిరంగసభలలో కూడా రాష్ట్రవ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఇతర పార్టీలకు స్థానమివ్వక స్వాతంత్ర్యము తెచ్చిపెట్టిన కాంగ్రెసు సంస్థనే గెలిపించవలయునని చెప్పారు.

తరతరాలనుండి వచ్చిన పేదతనమును పోగొట్టుటకు కొన్ని సంవత్సరములు పట్టుననీ అందుకు పంచవర్ష ప్రణాళికలను అమలు జరుపుకున్నామనీ ప్రజల ఆజ్ఞను శిరసావహించుటే ప్రజా ప్రతినిధులైన వారికర్తవ్యమనీ గ్రామ గ్రామములో పాఠశాలలను నెలకొల్పి నిరక్షరాస్యతను నిర్మూలించుతున్నామనీ14సంవత్సరములలో కాంగ్రెసు ప్రభుత్వము సాధించిన అభివృద్ధి ప్రజలకు తెలిసినదేనని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులకు నీతి, నిజాయితీ లేదని ఆయన వివరించారు.

అరచేతిలో వైకుంఠము చూపుతామని కమ్యూనిస్టుపార్టీ చెప్పేకల్లబొల్లిమాటలు నమ్మక ప్రజా రాజ్యమును బలపత్తరము చేయవలయునంటే కాంగ్రెసును గెలిపించవలయునని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు సంస్థ బోత్ నియోజకవర్గానికి కర్ణయించిన అభ్యర్థి శ్రీ మాధవరెడ్డి కష్టపడి పనిచేసే కార్యకర్తఅనీ విజ్ఞానవేత్తయనీ, నియోజకవర్గము కీర్తి నిలబెట్టగలరనీ ఆయన పరిచయము చేశారు.

శ్రీమాధవరెడ్డి ప్రసంగిస్తూ కమ్యూనిస్టుపార్టీ అధికారములోనికి వచ్చిన రైతులకు స్వేచ్ఛ యుండదనీ, కూలీలుగా మార్చుతానీ చెప్పారు.

బోత్ సమితి అధ్యక్షులు శ్రీ వెంకటరమణ కాంగ్రెసు సేవగురించి వివరించారు. కాంగ్రెసునే గెలిపించగలమని మంత్రికి ఆయన హామీ ఇచ్చారు. శ్రీయుతులు లక్ష్మణరావు, అంబారావు మొదలగు ప్రముఖులు ఉపన్యాసము లిచ్చారు.

గ్రామాలనుండి బహిరంగసభలో పాల్గొనుటకు వేలసంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ఈకార్యక్రమములో జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు ప్రస్తుత యం.పి. అభ్యర్థి శ్రీ జి. నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

మనిషి ఆలోచనలను కనిపెట్టే యంత్రం

సోవియటు మనస్తత్వ శాస్త్రజ్ఞుల పరిశోధనలు

మాస్కో, జన 17

మనిషి మాట్లాడక పోయినా వాని మెదడులో కలిగే ఆలోచనలనుబట్టి పనిచేసేయంత్రాన్ని గూర్చి రష్యన్ సమాఖ్యలోని మనస్తత్వశాస్త్ర సంస్థలో పరిశోధనలు జరుగుతున్నాయి.

మనిషి మెదడులో కలిగే ఆలోచన ఒత్తిడి వానిని మాటాడేటట్టు చేస్తాయని ఇవాన్‌పావ్‌లోవ్ (1849-1936) చెప్పిన సిద్ధాంతం ఆధారంగా యీ ప్రయోగాలు జరుగుతున్నాయి. యీ ఆలోచనల ఒత్తిడులను గ్రహించే పరికరాలతోప్రయోగాలుచేస్తున్నారు

ఈ ప్రయోగాలు జరుగుతున్న మనస్తత్వశాస్త్ర సంస్థను సందర్శించి టాస్ విలేఖరి యిలా వ్రాస్తున్నాడు:

ఒక మనిషిని కేబిన్‌లో వుంచి వాని తలమీద, పెదవులమీద ఎల్క్ట్రోడులుంచుతారు. వాడు ఏమీ ఆలోచించకుండా వుండేందుకు ప్రయత్నించాలని బయటనుండి శాస్త్రవేత్త మైక్రోఫోన్‌లో వానికి తెలియజేస్తాడు. వాని మెదడులోనూ, శబ్ద ఉత్పత్తి కండరాలలోనూ వెలువడే విద్యుత్ ప్రవాహాలు ఆసిలోగ్రాఫ్ తెరపై కనిపిస్తాయి. అవి అతి ప్రశాంతంగా కదలడం గమనిస్తారు శాస్త్రవేత్తలు

తర్వాత కేబిన్‌లో మనిషి ఆలోచించడం మొదలు పెడతాడు. ఏదో గుణించడమో, విదేశీఅక్షరాలు చదవడానికి ప్రయత్నించటమో చేస్తాడు. వాడు మాట్లాడడు. కానిరికార్డరులో మాత్రం వాడేమి "మాట్లాడేది" తెలియజేస్తుంది. ఆ అంతరంగిక వాక్ ప్రవాహం ఆసిలోగ్రాఫ్ యంత్రంపై రేఖలుగా కనిపిస్తాయి. వాటిని వివరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఒక శబ్దాన్ని వేరొక శబ్దం నుండి వేరుచేసి తెలుసుకునే ప్రమాణాలను కనిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు శాస్త్రవేత్తలు. ఇప్పటికీ మనిషి ఉచ్చరించిన అచ్చుల శబ్దస్వరూపం ఎలా వుంటుందో తెలుసుకున్నారు.

మరోఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక

న్యూఢిల్లీ, జనవరి 17

తిరుపతి షెడ్యూల్డుకాస్టు నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేయుటకు కాంగ్రెస్ కేంద్రఎన్నికల కమిటీ సి. దాసును ఎంపికచేసింది.

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ తవనంపల్లి నియోజకవర్గంనుండిరాష్ట్రీయానసభకు పోటీ చేయడానికి రాములురెడ్డిని సెంక్షన్ చేసింది.

——

భారత రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవ జానపద నృత్య కార్యక్రమాలు

న్యూఢిల్లీ, జన 17

భారత రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమంలో భాగం జనవరి 27, 28 తేదీలలోజాతీయ స్టేడియంలో జరిగే జానపద నృత్య ఉత్సవం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 800 మంది కళాకారులు పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్‌తోసహా 11 రాష్ట్రాలు, మూడు యూనియను ప్రాంతాలకు చెందినకళాకారులువారి లోపున్నారు.

జానపద నృత్యోత్సవాలు జనవరి 27వ తేదీ సాయంత్రం 6గంటలకు, జనవరి 28 సాయంత్రం 3గంటలకు జరుగుతాయి. వీటికిటిక్కెట్లు రు.5,రు.2,50 నయాపైసలు టిక్కెట్లఅమ్మకంజనవరి 16నుంచేజరుగుచున్నది. టిక్కెట్లఅమ్మకము ద్వారా వచ్చినసొమ్ము ప్రధాన మంత్రిజాతీయసహాయనిధికి యిస్తారు.

గోవాలో బోధనా భాషగా పోర్చుగీసు తొలగింపు

మాజీ పోర్చుగీసు వలసల ఉపాధ్యాయుల అభ్యర్థన

పాంజిమ్, జనవరి 17

ఈవారాంతమున ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సమావేశమిక్కడ జరిగినది. పోర్చుగీసుభాషను బోధనా భాషగా తొలగించి, దాని స్థానే ఇంగ్లీషుగాని, మరాఠీ గాని ఉంచాలని కోరబడినది. దేశంలోని ఇతర ప్రాంతాలలో మరాఠీ, ఇంగ్లీషు బోధనాభాషలుగా గల ప్రాంతాలలో ఉన్న పాఠ్యక్రమాన్ని ఇక్కడకూడా యేర్పాటు చేయాలని కోరబడింది.

ఈ సమావేశానికి గోవా అన్ని ప్రాంతాల ఉపాధ్యాయులు వచ్చి 8 తీర్మానాలను చేశారు. ముందువర్షమే అసెంబ్లీలో ప్రాథమికోపాధ్యాయులకు తగు ప్రాతినిధ్యం కల్పించాలని కూడా ఒక తీర్మానం చేయబడింది.

ఉర్దూ, గుజరాతీపాఠశాలలలోఅదే బోధనాభాషలను కొనసాగించవలసిందనితీర్మానించబడినది ప్రభుత్వంచేతను ప్రైవేటు సంస్థలచేతను నడుపబడుచుమారు 15 ఉర్దూ పాఠశాలలు, మరికొన్ని గుజరాతీపాఠశాలలు డయ్యూ డామన్‌లలో కలవు.

ప్రాథమికపాఠశాలలో పోర్చుగల్ చరిత్రను బోధించకుండునట్లును, ఇంగ్లీషురాని ఉపాధ్యాయులకు ఇంగ్లీషు నేర్చుకొనుటకు 15 సంవత్సరాలవ్యవధి ఇవ్వాలనితీర్మానించబడినది. 6సంవత్సరాల నుండి 12 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు నిర్బంధప్రాథమిక విద్యను అమలు పరచాలని సమావేశములో కోరబడినది.

ప్రాథమిక ఉపాధ్యాయుల ఇప్పుడున్న నెల వేతనమును రు. 275నుండి రు. 400 ముందుకూడా కొనసాగించాలని కోరబడినది. పెన్షన్, సంవత్సరానికి ఒకనెల ప్రివిలేజ్ సెలవు. ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి ఆరునెలల సెలవు, రాష్ట్రంలో ఉచితప్రయాణం వంటి సౌకర్యాలు కూడా ఇకముందు వలెనే ఉండాలని కోరబడినది. ——...

భారత చరిత్ర చర్విత చర్వణం కాజాలదు

స్వతంత్ర పార్టీ ప్రతిపక్షమని ప్రధాని విమర్శ

ఉదయపూర్, జన 17

పాతబడిన జమీందారీ పద్ధతులను పైకితేవాలనుకొంటున్న స్వతంత్ర పార్టీ కలలు ఏనాటికీ ఏమాత్రంఫలించవనినిన్నఇక్కడ ప్రధాని నెహ్రూఅన్నారు.

ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూమళ్ళీరాజులూ, మహారాజులూవచ్చి దేశాభివృద్ధిచేస్తారనటం వట్టిభ్రమ. స్వతంత్ర పార్టీయే గెలిస్తే చరిత్ర పుటలను వెనుకకు తిరగవేసి, భారతదేశం గత 14 సంవత్సరాలలో సాధించిన ప్రగతినికూకటి వ్రేళ్ళతో పెల్లగిస్తారని హెచ్చరించారు. "ఎవ్వరూ భారత చరిత్రను చర్విత చర్వణం చేయలేరు, ఇది ఎప్పుడూజరుగదు"అనికూడాఅన్నారు

రాజులు, మహారాజులు మళ్ళీ పూర్వపుస్థితికి వస్తారనుటచాలా అశ్చర్యాన్ని కలిగిస్తున్నదని, దీనిని ఎవరూ సహించలేరన్నారు. వీరికెవరైనా సహకారమిచ్చినచో వారి వ్యక్తిగతంగానే లాభపడతారని, అప్పుడు గాని ప్రజలకు తెలిసిరాదని వివరించారు. వారి కాలము గతించినది. గతించినకాలము మళ్ళీరాదన్నారు.

ప్రధాని నెహ్రూ జయపూర్ లో కూడా ఒక బహిరంగసభలో మాట్లాడుతూ స్వతంత్ర పార్టీ సాంఘికంగా వెనుకబడినదనీ ప్రతిపక్ష పార్టీ అని వ్యాఖ్యానించారు. రాజులు, మహారాజులు, జాగీర్దార్లు, జమీందార్లు, పెట్టుబడిదారులు వారికి వారే ఆకర్షించుకోబడుతున్నారనీ, సామాన్య ప్రజ గోడువారికక్కరలేదనీఅన్నారు

బహిరంగ సభకు వచ్చిన రెండు లక్షలమంది నుద్దేశించి మాట్లాడుతూ, స్వతంత్రపార్టీగాని, మరే పార్టీగాని చంత్రపుటలు త్రిప్పలేదన్నారు. జాతీయాభివృద్ధికి ప్రజాభివృద్ధ పథంలో ఇతర పార్టీలు అడ్డుకట్టలు నిర్మిస్తున్నారనీ, అట్టి వ్యతిరేక పార్టీలతో అప్రమత్తతో మెలగాలని హెచ్చరించారు.

——

శ్రీ మాడపాటికి కంటిఆపరేషన్

హైద్రాబాద్, జన 17

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావుకు కంటి బాధయుండగా నేడు డా॥ పి. శివారెడ్డి శస్త్రచికిత్స జరిపారు. శ్రీ హనుమంతరావు కోలుకుంటున్నారని తెలిసింది.

పాకిస్తాన్ అభ్యర్థన నిరాకరింపబడాలి

అవకాశవాదతత్వం తప్ప ఆవసరమేమీ లేదని భద్రతా సంఘానికి ఇండియా లేఖ

న్యూయార్కు, జన 17

కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం సమావేశమై చర్చించాలన్న పాకిస్తాన్ అభ్యర్థనను నిరాకరించాల్సిందిగా నిన్న భారతదేశం భద్రతా సంఘాన్ని కోరింది. భారత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా ఒక లేఖద్వారా భారత ప్రభుత్వం కోర్కెను భద్రతా సంఘాధ్యక్షుడు సర్ పాట్రిక్ డీన్ (బ్రిటన్)కు అందజేశారు.

కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్తాన్‌ల మధ్య నేరుగా సంప్రదింపులు జరుగడానికి గాని, భద్రతాసంఘంలో ఆ సమస్యను చర్చించడానికిగానిభారత దేశంలో ఎన్నికలు జరుగనున్న యీ సమయం యేమాత్రం అనువయినది కాదని శ్రీ సి. ఎస్. ఝా భద్రతా సంఘ సభ్య దేశాలకు తెలిపారు.

భారత నాయకులంతా ఎన్నికల కార్యక్రమాలలో నిమగ్నులై ఉన్న యీ తరుణంలో ఎప్పుడో 1958 లో పమితి ప్రతినిధి ఫ్రాంక్ గ్రాహం అందజేసిన నివేదికమీద చర్చలు జరుపడానికి పాకిస్తాన్ భద్రతాసంఘ సత్వర సమావేశాన్ని కోరుతున్నదంటే పాకిస్తాన్ ఏదోవిధంగా అవకాశాన్ని వినియోగించుకొని ఆందోళనాత్మక, ప్రచారాత్మక తత్వంచూపి లాభం పొందాలని తాపత్రయ పడుతున్నట్లు స్పష్టమవుతున్నదనీ ఇప్పుడు కాశ్మీర్ సమస్యపై తక్షణచర్చ జరగాల్సిన పరిస్థితి ఏమీలేదనీ శ్రీఝా వివరించారు. పాకిస్తాన్‌తో సంప్రదింపులకు ఎప్పటికైనా భారత ప్రభుత్వం సంసిద్ధంగానే ఉన్నదనీ ఎన్ని కారుకూతలు వేస్తున్నప్పటికీ పాక్ అధ్యక్షుని ఇండియాకు రావలసిందిగా ప్రధానినెహ్రూ ఆహ్వానించే ఉన్నారనీ శ్రీఝా తనలేఖలో తెలిపారు ——...

పోర్చుగీసు కాల్పులకు మరణించిన జాలరి

మైసూరు ప్రభుత్వంచే అతని భార్యకు 2 వేలు సహాయం

కార్వార్, జన 17

అంజదేవ్ దీవి వద్ద గత నవంబరు 24న పోర్చుగీసువారు కాల్పులు జరుపగా మరణించిన జాలరి శ్రీ రాజారామ్ కొచేర్కర్ భార్య శ్రీమతి పార్వతి (14) కి మైసూరు ప్రభుత్వం 2వేల రూపాయల నగదు సహాయం చేసింది.

.....

అసెంబ్లీకి సోషలిస్టు అభ్యర్థుల జాబితా

అలహాబాదు, జన 17

భారత సోషలిస్టు పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆంధ్రప్రదేశ్ నుండి పోటీ చేయడానికి యీ దిగువ అభ్యర్థుల్ని నిలబెట్టుతున్నది:

అసెంబ్లీ స్థానాలు: పిన్నమనేని రామచంద్రరావు- కొవ్వూరు, కొల్లూరు వెంకటేశ్వర్లు- పాలకొల్లు, వి. సత్యధామం, పల్లపోలుసాంబయ్య- చీరాల, కొమ్ము మళిల్- సంతమాగులూరు, చింతలనాగయ్య- పెదకాకాని, గండికోట వెంకటేశ్వర్లు- చెల్లూరు, కత్తుల రమణయ్య- కోవూరు, భ్వజాహుసేన్- ఉదయగిరి, కె. నాగప్ప- కదిరి. బ్రదీవిశాల్ పిట్టి- హైకోర్టునియోజకవర్గం, ఆంజయ్య- సికింద్రాబాద్. సాంబమూర్తి- సికింద్రాబాద్, అబ్దుల్ రవూఫ్- లక్సెట్టిపేట, గౌతంరావు- మైదారం, కృష్ణారెడ్డి- కరీంనగర్, జగన్నాథరెడ్డి- మెదక్, అబ్దుల్ సుభాన్- జహీరాబాద్, ఎం. సుబ్బారావు- వరంగల్, సురిగి రాములు- దేవరకొండ, రుక్మారెడ్డి- పెద్దపూర.

——...

ఎన్నికల సమాచార దర్శిని

ఎన్నికల కమిషన్‌చే ప్రచురణ

న్యూఢిల్లీ, జన 17

మొదటి, రెండవ జనరలు ఎన్నికల సందర్భంలో అభ్యర్థులకు సమాచార దర్శినిని ఎన్నికలకమిషన్ ప్రచురించినదనీ ఎన్నికల చట్టం నిబంధనలలో యిప్పుడు అనేక మార్పులు వచ్చినందున ప్రజా ప్రతినిధుల సభకు, రాష్ట్ర శాసన సభలకూ పోటీ చేసే అభ్యర్థుల నిమిత్తం పూర్తిగా సవరించిన సమాచార దర్శినిని యిప్పుడు ప్రచురించడం జరిగినదనీ ఎన్నికల కమిషన్ సర్క్యులర్ పత్రికా ప్రకటనలో తెలియజేసింది. అప్రకటనలో యింకా యిలా వుంది: ఎన్నికల చట్టం నిబంధనలతోపాటు అభ్యర్థుల కవసరమైన ముఖ్య విషయాలన్నీ అందులో పొందుపరచబడ్డాయి. దీని ఖరీదు 75 నయాపైసలు.

"పోలింగు ఏజంట్లకు సూచనలు" అన్న 10 పేజీల కరపత్రాన్ని కూడా ఎన్నికల కమిషన్ ప్రచురించినది. దీని ఖరీదు 15 నయాపైసలు. ప్రతులు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల ఉద్యోగుల నుంచి పొందవచ్చును.

లక్సెట్టిపేటనుండి జె.వి.తో పీతాంబరరావు పోటీ

హైదరాబాద్, జనవరి 17

వచ్చే జనరల్ ఎన్నికలలో పోటీ చేయనిమిత్తం లక్సెట్టిపేట కాంగ్రెస్ ఎం-ఎల్-ఏ

వాణిజ్య వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం.4412

హైదరాబాదు, జనవరి 17
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	51-00 53-50
గుజ్జులు	54-50 57-00
నెం. 19 నెంబర్లు	52-00 53-00
దొడ్డు బియ్యం	49 00 51-00
గర్కులు	50-00 52-00
వానకరాలు	52-00 57-00
బంగారు తీగెలు	69-00 72 00
గొట్టెబియ్యం	43-00 46-00
24 నెంబర్లు	69-00 72-00
ఎస్.కె.కె. బియ్యం	68-00 71-00
కొత్తసాంబర్లు	69-00 67-00
పాతసాంబర్లు	89-00 84-00
కుసుమ బియ్యం	61-00 68-00
పచ్చజొన్నలు	84-00 86-00
చట్టి జొన్నలు	85-00 89-50
తెల్లజొన్నలు	41 00 45-50
వరుపు	121-00 132 00
కందులు పెద్దవి	42-00 45-50
కందులు చిన్నవి	38-00 41-00
మినుములు	62-00 67-00
సెనగలు	46-00 49-00
పెసలు	40-00 45-00
ఉలవలు	25-00 30-00
తెల్లం	27-00 34-00
మిరపకాయలు	80-0 152-00
చింతపండు	90-00 125-00
పుల్లిగడ్డ	12.00 16-00
యెల్లిగడ్డ	90-00 100-00
తెల్లమద్దులు	112-00 123-00
ఆముదాలు	66-00 68-00
ధనియాలు	58 .00 62-00
కుసుమలు	47-00 52-00
యిలాతివల్కు పెద్దది	92-00 98-00
యిలాతివల్కు సం॥ 18	74-00 79-00
బన్సి గోధుమలు	88-00 89-00
కర్ బతి గోధుమలు	55-00 61-00
పత్తిగింజలు	84-00 88 .00
కందిపప్పు పెద్దది	58-00 60-50
కందిపప్పు చిన్నది,	52-00 54-50
సెనగపప్పు	52-00 58-50
మినుపపప్పు	84-00 85-50
పెసరపప్పు	58-00 60-00
పల్కుమాసె 10 కిలో	18-12 18-25
కల్నిపిండి	28-25 28-50
ఆనుములు	37-00 40-50

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలుప్రాయించినాము గిట్టినవరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

.....

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవయ్య గారి
చంద్రయ్య సిద్ధంబర్ బజారు
ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, జనవరి 17

బంగారం 10 గ్రాం	118-00
అలోక్ చీప్ ,,	118-25
నవరణ	96-00
వెండి (1కిలో గ్రాంధర)	210-00
చిల్లర (10 గ్రాంలధర)	2-12

.....

హెడ్‌క్లర్క్ ఉద్యోగానికి రాజీనామాఇచ్చిన జనసంఘ అభ్యర్థి

గుంటూరు, జనవరి 17

జనరల్ ఎన్నికలలో పోటీచేయు నిమిత్తం శ్రీఅన్నపురెడ్డి తిరుపతయ్య గారు గుంటూరులో వెటర్నరి ఆఫీసులో తమ హెడ్‌క్లర్క్ ఉద్యోగానికి రాజీనామా యిచ్చినారు. వీరు జనసంఘఅభ్యర్థిగా పాదిలి అసెంబ్లీనియోజక వర్గంనుండిపోటీచేస్తున్నారు.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ వైద్యసంస్థలలో 1961-62 సంవత్సరమునకు అబ్‌సార్బెంట్ కాటన్ వూల్ తయారుచేయునట్టి కంపెనీల తయారీదారులు లేక డిస్ట్రిబ్యూటర్ల నుండి అబ్‌సార్బెంట్ కాటన్‌వూల్‌ను సప్లయిచేయుటకు డూప్లికేట్‌లో సీల్డుటెండర్లు కోరుచున్నారు.

టెండర్లు 5-2-62 సా॥ 5-0 గం॥ లోపు దిగువ సంతకము చేసినవారికి అందజేయవలెను.

టెండరుదార్లు వస్తువులయొక్క మొత్తమువిలువనుండి 5%నకు సమానమైన మొత్తమును డిపాజిట్‌గా ప్రభుత్వ ట్రెజరీలో గాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక హైదరాబాద్‌లలో "డిపాజిట్లు, అడ్వాన్సులు-వడ్డీ కలిగియుండనట్టి పార్టు II డిపాజిట్లు- సి- ఇతరడిపాజిట్లు- అబ్‌సార్బెంట్ కాటన్‌వూల్ సప్లయికి కోరబడిన డిపాజిట్ల" పద్దుల క్రింద చెల్లించి టెండరువెంట చలాన్ జతపరుచవలెను.

టెండరువెంట ప్రస్తుతపు ఇన్‌కంటాక్స్ మరియు సేల్స్‌టాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు జతపరుచవలెను.

టెండర్లు 6-2-1962 ఉదయం 11-0 గం॥ దిగువ సంతకము చేసినవారిసమక్షమున తెరువబడును. మరియు ఇతర వివరములు కూడ దిగువ వారినుండి పొందవచ్చును.

(సం.) జె. శ్రీనివాసరావు
మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ తరపున.

16 వ మహత్తర వారం

హైదరాబాదు మూవీస్ వారి
పెళ్లికానిపిల్లలు
దర్శకత్వం సీయారావు

రీగల్- ఖైరతాబాద్
ఆటలు: 6-30, 9-30.

2 వ వారము:
వెంకటలక్ష్మి- ఖమ్మం శ్రీనివాస్ టాకీస్ - రామవరం.
హైహింద్ - సూర్యాపేట. —రామకృష్ణా పిక్చర్సు విడుదల.

రేపు సా॥ 3-30 నుండి గొప్ప విడుదల
లైట్ & షేడ్స్
సాంఘిక చిత్రం
సంజోగ్

తా: ప్రదీప్‌కుమార్, అనితాగుహ, సుభాషిణి, రాజ్‌మెహర, ఓంప్రకాశ్.

సంగీతం : మదన్‌మోహన్.

మనోహర్- సికింద్రాబాద్

6 వ సంయుక్త వారం
అన్నపూర్ణా వారి
ఇద్దరు మిత్రులు
నాగేశ్వరరావు,
రాజసులోచన,
ఇ. వి. సరోజ.
దీపక్ మహల్- హైదరాబాద్ రాజేశ్వర్- సికింద్రాబాద్
రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-30, 6-00, 9 30 గం॥
శ్రీనివాస్ - వరంగల్.
—నవయుగ రిలీజ్.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శుక్రవారం జనవరి 19

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 వి.ఆర్. ధనం, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీ సంసార్ (హిందీ). 1-30 డి. వి. పలూస్కర్, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బివలె, 2-10 ఉ-వా, 2 20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గాంధీ వర్ (ఉర్దూ), 7-30 కర్ణాటక సంగీత కచేరి. 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30నాటిక, 9-45 సుగమ్ సంగీత్, 10-00 ఎ.కానన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-4 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 పి. విశ్వనాథం: వీణ, 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 శాస్త్రీయ సంగీతం, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వి. ఆర్. ధనం 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7.30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 విజయవాడ వలె, 9-30 హైద్రాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుశ్రోదయం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 హైదరాబాద్ వలె, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 కదంబం: సమర్పణ: కూచిమంచి, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 నుంచి రాజు నత్యనారాయణ మూర్తి 1-30 లలిత సంగీతం: పి.వి. సుబ్బులక్ష్మి 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 సంగీత కచేరీ, 9-00 ఆం-వా, 9-15 ఫిల్మ్‌సంగీతం, 9-30 లోకంతీరు నాటిక రచన: రావికొండలరావు. 9-45 మంచిరాజు సత్యనారాయణ మూర్తి, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

అజయఘోష్ మృతికి కార్పొరేషన్ సంతాపతీర్మానం

హైదరాబాద్, జనవరి 17

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అజయఘోష్ మృతికి సంతాపతీర్మానాన్ని ఆమోదించింది

కార్పొరేషన్ ఇంటిగ్రేషన్ అండ్ నిస్ట్రేషన్ కమిటీలు గూడా ఇట్టి సంతాప తీర్మానాలనే చేశాయి.

ఫిన్‌లెండ్ అధ్యక్షత

హెల్సింకి, జన 17

ఫిన్లెండ్ అధ్యక్ష ఎన్నికలకు ఫలితాలు నేటిఉదయంవెల్లడింపబడడంతో ప్రెసిడెంట్ కెక్కోనెన్ తిరిగి ఎన్నిక కాగల పరిస్థితి స్పష్టమయింది. మొత్తం 145 ఓట్లు ఆయనకు అనుకూలముగా వచ్చాయి. మరో 53ఓట్లు కూడా ఇతర పక్షాలనుండి రాగలవు. ఫిబ్రవరి 15 న అధ్యక్ష యెన్నికలు జరుగుతాయి.

రాష్ట్రపతికి నేత్రవ్యాధి

రిపబ్లిక్ దినోత్సవాలకు కూడా హాజరు కాకుండా విశ్రాంతికి నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 17

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌కు అకస్మాత్తుగా సంభవించిన ఒక నేత్ర వ్యాధి పల్లదృష్టిబలం తప్పుతున్నట్లు తెలిసింది.

పాట్నానుండి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు చికిత్సచేసే ప్రత్యేక నేత్రవైద్యుడు రావింపబడినాడు. ఈలోగా డాక్టర్లు నేత్రాలకు బరువుగాఉండే పనులేమీ చేయవద్దని పూర్తి విశ్రాంతి తీసుకోకపోతే దృష్టిబలము మరింత తప్పవచ్చునని సలహా ఇచ్చారు.

రాష్ట్రపతి అన్ని కార్యక్రమాలనూ రద్దుచేసుకొంటున్నారనీ రిపబ్లిక్ దినోత్సవాలకు కూడా హాజరు కారనీ రాష్ట్రపతి సైనిక కార్యదర్శి ప్రకటించారు.

...—

బి. సి. జి. టీకాల ఉద్యమం

ఆరవ అఖిల భారత మహాసభ సిఫార్సులు

బెంగుళూరు, జన 17

తృతీయ ప్రణాళికా కాలములో ఇంటింటికీ వెళ్ళి బి.సి.జి.టీకాలు వేసే ఉద్యమాన్ని నిర్వహించాలనీ ముఖ్యముగా 15 ఏళ్ళలోపు వయస్కులకు యీ టీకాలు వేయాలనీ ఆరవ అఖిల భారత బిసిజి మహాసభ సిఫార్సు చేసింది. వసిసాలకు కూడా బిసిజి టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టాలనీ, దేశములో పురపాలక సంఘాలూ, నగర పాలక సంఘాల బిసిజి టీకాల ఉద్యమాన్ని తమ మామూలు ప్రజారోగ్య కార్యక్రమంలో భాగంగా పరిగణించి, తగుచర్యలు తీసుకోవాలనీ కూడా సిఫార్సు చేయబడింది.

జాతీయ క్షయవ్యాధి పరిశోధనా సంస్థలో డాక్టర్లకూ, సాంకేతికులకూ శిక్షణ యిచ్చే కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధవహించాలని యీ సభ సిఫార్సు చేసింది.

ఈ సభకు భారత ప్రభుత్వములో క్షయవ్యాధి విషయాల సలహాదారు, డాక్టరు పి. వి. బెంజమన్ అధ్యక్షత వహించారు. ఈఉద్యమ నిర్వహణలో ఎన్ని ఇబ్బందులు నెదుర్కోవలసి వచ్చినప్పటికీ, సర్వతోముఖమైన ప్రగతి సాధించబడిందని ఆయన తన అధ్యక్షోపన్యాసంలో చెప్పారు. ద్వితీయ ప్రణాళిక ఆఖరునాటికి సుమారు16.5 కోట్ల మందిని పరీక్షించారనీ,సుమారు 6.5 కోట్లమందికి బిసిజి టీకాలు వేశారనీ ఆయన వెల్లడించారు. తృతీయ ప్రణాళికా కాలములో 14 ఏళ్ళలోపు బాలలకు దాదాపు 10 కోట్ల మందిని పరీక్షించడమవుతుందనీ, అందుకు తగినట్లుగా తగు చర్యలు తీసుకుంటారనీ ఆయన అన్నారు.

1951-61 సంవత్సరాలమధ్య బిసిజి ఉద్యమానికి యునైటెడు నేషన్సు అంతర్జాతీయ శిశు సంక్షేమ సంస్థ దాదాపు 16,65,000 డాలర్ల విలువైన మందుసామగ్రి సప్లయి చేసిందనీ, భారత ప్రభుత్వం 64 లక్షలరూ.లూ, రాష్ట్ర ప్రభుత్వాలు 4 కోట్ల రూ.లూ కేటాయించాయనీ ఆయన తెలియజేశారు. మద్రాసులోని బిసిజి పరిశోధనాలయం రూ. 48 లక్షల విలువైన బిసిజి టీకాల మందు సప్లయి చేసింది.

ఈ బిసిజి టీకాల ఉద్యమం జయప్రదమవడానికి అవసరమైనంత మంది సిబ్బందిని నియమించవలసిందని డాక్టరు బెంజమన్ అన్ని రాష్ట్రాలకూ విజ్ఞప్తి చేశారు.

లారీప్రమాదంలో ముగ్గురి మృతి

మిమోగా, జన 16

రోడ్డుప్రక్కనగల చెట్టుకు ఇక్కడికి మూడు మైళ్ళ దూరములోగల హనాన్‌వాడివద్ద ఒక లారీ గ్రుద్దుకొని అందుగల ముగ్గురు వెంటనే మరణించారు. లారీ డ్రైవర్ మాత్రం గాయాలతో బయటపడినాడు.

శ్రీచేబ్రోలు హనుమయ్యకు కాంగ్రెసు అభ్యర్థిత్వం

గుంటూరు, జనవరి 17

గుంటూరు రూరల్ నియోజక వర్గానికి శ్రీచేబ్రోలు హనుమయ్యను కాంగ్రెసు అభ్యర్థిగా నియమిస్తూ నిర్ణయము తీసుకున్నట్లు హైదరాబాదునుండి అందిన తంతి వార్తవల్ల తెలిసింది.

మత్స్య సహకార సంఘము

మరియు వరపతి సంఘముల ఉపకమిటీ సమావేశము నిటీ గంగపుత్రి సంఘము తీర్మానము ప్రకారము ఆలోక్‌బజార్ మరియు ఖైరతాబాద్ స్థానిక గంగపుత్ర సంఘములందు శ్రీ బి ఎం. సత్యనారాయణ అధ్యక్షతన జరుపబడినది.

చిత్రసమీక్ష:

రాజకమల్స్ 'స్త్రీ'

స్త్రీ సౌందర్య సీమ, స్త్రీ ప్రేమ మూర్తి, స్త్రీధర్మావలంబిని, సమయ ప్రాప్త ధైర్యశాలిని స్త్రీ, మాతృమూర్తి, గురుమాత స్త్రీ, జాతి నిర్మాతస్త్రీ-

స్త్రీలోని ఇన్ని దశలనూ శకుంతల కథ ద్వారా ప్రబోధించడానికి "స్త్రీ" చిత్ర రూపంగా ప్రఖ్యాత దర్శకుడు శాంతారాం కృషిచేశారు. రాజకమల్ కళామందిర్ వారి చిత్రమంటే ప్రజాభిమానం లభిస్తుందన్న ఆత్మ విశ్వాసము శాంతారాంకు ఎంత వరకు ఉన్నదో, చిత్రం మొదట్లో సంప్రదాయంగా చూపించే టైటిల్స్‌ను అసలే విసర్జించడమే తెలుపుతుంది. స్త్రీని గురించిన వర్ణనల్లోకం చదివిస్తూచంద్రవంక, నవకమలం, విల్లంబులు, పత్రం, పాశం-పిట్టన్నింటిని జతపరచి స్త్రీఅనే అక్షరంగా మార్చి చూపించిన ఆకర్షక "స్త్రీ" అక్షరం తప్ప మరో అక్షరం ఈచిత్రంలో చూపించబడలేదు. అలాగే మధ్యలో ఉరుములు మెరుపులన్నివేళమప్పుడు మెరుపు తీగలో "ఇంటరువల్" అని చూపిస్తాడు. ఆద్వంతాల్లోనే శాక నిర్వహణ పద్ధతితోకూడా ప్రతి చిత్రానికొక విలక్షణత్వం సాధిస్తాడు శాంతారాం అనే అభిప్రాయం యీ "స్త్రీ" చిత్రంతో కూడా బలపడుతుంది.

కొత్త నటీ నటుల్ని తయారుచేయగల సామర్థ్యము ఉన్న శాంతారాం యీచిత్రంలో అరడజను సింహాలతో కళాత్మకంగా సర్కస్ చేయించాడు. నన్నీ-మున్నీ పని ఖరతుడు పారాడుతూవచ్చి సింహం మీసాలుపట్టుకు లాగుతూ నాటిక బయటికి తెచ్చి సింహాన్ని వెక్కిరించిన పాటుఒక్కటే చాలు శాంతారాం కృషి తెలుపడానికి.

స్త్రీచిత్రమంతా కనువిందైనవర్ణాల సమ్మేళనం. బ్రహ్మాండమైన సుందర దృశ్యాలతో ప్రతి ఫ్రేమూ కళాత్మకంగా తయారుచేయబడింది. అసలీ చిత్రాన్ని కొంతైనాస్టుడియో సెట్టింగులతో తీశారాఅని అనుమానించాల్సి వస్తుంది. ఔట్‌డోర్ దృశ్యాల్లో శాంతారాం విచక్షణా ప్రతిభ గోచరిస్తుంది. సాంకేతిక నిర్దుష్టతతో ఉన్నత స్థాయిలో తీయబడిన "స్త్రీ" చిత్రం రాజకమల్ సీసాలో పోసిన శకుంతల సారాయం, కథాగమనంమందకొడిగా సాగినా. సంభాషణల సొరు ఆకర్షకమనిపించక పోయినా దాదాపు 17 వేల అడుగుల నిడివిగల రాజకమల్స్ చిత్రం చూడడములో కనువిందైన దృశ్యాలు వర్ణాలు వాటికివన్నెతెచ్చిన సాంకేతిక దర్శక ప్రతిభ చక్కని తోడ్పాటుగా ఉన్నాయి. రాజశ్రీ నృత్యాలు ఫరవాలేదనిపించాయి. పి. రామచంద్ర సమకూర్చిన పాటలు సందర్భోచితంగా కుదిరాయి.

సంగీతం దృష్ట్యాగాని కథా నిర్మాణం దృష్ట్యాగాని నటన దృష్ట్యాగాని ప్రత్యేకతలులేకపోయినప్పటికీ శాంతారామ్ ముద్రపడిన ఒకఉత్తమచిత్రంగా తయారుచేయబడిన "స్త్రీ" లోక్షాపకముండేది రాజకమల్స్ సాంకేతిక ప్రతిభ.

...—

నిజాంపేటవద్ద విమాన ప్రమాదం

పైలట్ మృతి

హైదరాబాదు, జన 17

దిండిగల్లులో ఏర్‌ఫోర్స్ అకాడమీ స్థానకు స్థలనిర్దేశానికై సర్వే చేయడానికివచ్చి ఏర్‌ఫోర్సు హెలికాప్టర్ చివరకు కూలిపోయిన ఒక విమానం నుండి యువపైలట్ భౌతికావశేషాల్ని కనుగొనవలసి వచ్చింది.

శిక్షణలోఉన్న పైలట్ నడుపుతున్న విమానం13వతేదిన నిజాంపేట, నస్రల్ గ్రామాలమధ్య (మెదక్ జిల్లా) కూలిపోయింది. ఆ విమానంలో పైలట్ ఒక్కడే ఉన్నాడు. అది హకీంపేటవిమానాశ్రయం నుండిబయలుదేరి ఉంది. ఆ కూలిపోయిన విమానంలో కాలిపోయి మిగిలిన పైలట్ భౌతికావశేషాల్ని ఏర్‌ఫోర్స్ హెలికాప్టర్ హైద్రాబాదుకు తెచ్చింది. ——

సింగరేణిగనుల్లో బొగ్గు ఉత్పత్తి

హైద్రాబాదు, జన 17

సింగరేణి బొగ్గు గనుల్లో 1961 డిసెంబరులో 280052 టన్నుల బొగ్గు ఉత్పత్తిఅయింది.1960వసంవత్సరంలో ఇదేనెలలో అయినబొగ్గు ఉత్పత్తి 268445 టన్నులు. ——

ఏకలక్షాహుతి విశ్వశాంతి శ్రీ విష్ణుమహా యజ్ఞము

పాత మల్లేపల్లి (సీతారాంబాగ్ ప్రక్కన)లో వడ్లనరసింహులు దేవాలయం వద్ద అష్టగ్రహ కూటమి శాంతికోరకై జనవరి 21 ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభించబడును.

నగర వార్తలు

చిక్కడపల్లిలోఅష్టగ్రహకూటమి శాంతి హోమం

లోకపు అష్టగ్రహకూట శాంత్యర్థమై, సర్వజనక్షేమార్థమై శ్రీ శ్రీనివాసపురం చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధియందు; ప్లవనామ సంవత్సర పుష్య బ॥ 4 గురువారము ది-25-1-62 మొదలుకొని, పుష్య బ॥ 8 శనివారం దిని 27-1-62 సర్యంతం, నిత్యం విష్ణు సహస్రనామ పారాయణములు,సప్తగ్రహజపములును హోమము జరుగును. శనివారం 27వ తేదీ పూర్ణాహుతితో సమాప్తిగాగలదు.

—

డాక్టర్ రాంలాల్‌కు పీడ్కోలు

రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయ సంఘం సమావేశం

హైదరాబాదు, జనవరి 17

రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయ సంఘము నేటి ఉదయం మహబూబియా బాలికలఉన్నత పాఠశాలలో ప్రత్యేక సమావేశమందు విద్యాశాఖ డైరెక్టరుగా రిటయిరయిన డాక్టర్ ఎన్. రాంలాల్‌కు హార్దికమైన పీడ్కోలు నిచ్చింది. క్రొత్త డైరెక్టరు డాక్టర్ వి.సి. వామన్‌రావుకు స్వాగతమివ్వబడింది. సంఘాధ్యక్షులు శ్రీ రాంచందర్‌సింగ్ సభకు అధ్యక్షత వహించారు. జంటనగరములనుండి ఉపాధ్యాయులువిద్యాశాఖాధికారులేకాక, జిల్లాలనుండి స్టేటుకౌన్సిలర్లు కూడా అత్యధికసంఖ్యలో వచ్చిరి సంఘపు అధ్యక్షులు, జిల్లాశాఖలఅధ్యక్షులు శ్రీ రాంలాల్ వామన్‌రావులను పుష్పమాలాలంకృతులను చేశారు.

సంఘపు ఉపాధ్యక్షులు శ్రీ రాంచంద్రారెడ్డి డాక్టర్ రాంలాల్‌కు సమర్పించిన పీడ్కోలు పత్రములో శ్రీ రాంలాల్ వ్యక్తిగత ప్రతిభావిశేషములు, ఉపాధ్యాయుల సంక్షేమము పట్ల ప్రదర్శించిన శ్రద్ధాసక్తులు ప్రశంసింపబడ్డవి. సంఘపు అసోసియేటు ప్రెసిడెంటు శ్రీ వామన్ రావుఅంజటి డాక్టర్ వామన్‌రావుకు యూనియన్ తరపున స్వాగతపత్రం సమర్పించారు.

శాసనమండలి సభ్యులు శ్రీ వి వి. రాఘవాచారి తమ ప్రసంగంలో డా॥ రాంలాల్ పరిపాలనాదక్షత నిర్భయత,నిష్పాక్షికతలనుగ్గడించారు. క్రొత్తగా డైరెక్టరయిన శ్రీ వామన్ రావుఉపాధ్యాయుడుగా జీవితంను ప్రారంభించి, వివిధ పదవులలో అనుభవమును సంపాదించి, ఉపాధ్యాయ లోకపు ప్రావీణ్యము బడయుట ఉపాధ్యాయులందరికి గర్వకారణమని ఉద్ఘాటించారు.

శ్రీ రాంలాల్ సంఘానికి తమ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వామన్ రావు తమ ఉపన్యాసంలో ఉపాధ్యాయులపట్ల, వారి సమస్యలపట్ల తమ హయాంలోతగు సహకార సానుభూతులు లభింపగలవని ప్రకటించిరి. శ్రీ రాంచందర్ సింగ్ యూనియన్ తరపున రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు ఉన్నతస్థాయినందు కొనుటకు అవిరళ కృషి చేయగలరని హామీఇచ్చారు.

గతవారం విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలో ఉద్యోగనిబ్బంది డాక్టరు రాంలాల్‌కుపీడ్కోలు తెలిపింది. పీడ్కోలు సమావేశంలో పరీక్షల డిప్యూటీ కమీషనర్ డాక్టర్ సి.బి. రావు శ్రీరాంలాల్ డైరెక్టరుగాఉన్న కాలంలో ఆంధ్రప్రదేశ్ విద్యాభివృద్ధికి సంబంధించినప్లానింగు కార్యక్రమములో దేశంలోఅగ్రస్థాయినందుకున్న దనిశ్లాఘించారు. అసిస్టెంటు డైరెక్టరు శ్రీడి. సంగమేశ్వరరావుకృతజ్ఞతాభివందనములుతెలిపారు(ప వి)……

ఇండోనీషియాకు యు.ఏ.ఆర్. హామీ

నెదర్లాండ్సుచే సూయజ్ కాలువ వాడుకోనీయమని

జకార్తా, జన 17

ఇండోనీషియామీద దాడి చేసేందుకు సూయజ్ కాలువ ద్వారా నౌకల్ని సప్లయిల్ని నడిపించడానికి నెదర్లాండ్సుకు ఎట్టిఅవకాశమూ ఇక్కడ అగత్ రిపబ్లిక్ ప్రభుత్వం యివ్వదనియు. ఏర్. ఉపాధ్యక్షుడుఆర్ మార్షల్. అబ్దెల్ హకీం అమీర్ హామీ ఇచ్చినట్లు ఇండోనీషియా స్టేట్ మంత్రి అబ్దుల్ గనీ నేడు తెల్లడించాడు.

సూయజ్ కాలువ వ్యవహారములో 1956లో ఇండోనీషియా చేసిన సహాయానికి మార్షల్ అమీర్ కృతజ్ఞత తెలిపాడట కూడా.

మార్షల్ అమీర్ ప్రస్తుతం ఇండోనీషియాపర్యటనలోఉన్నాడు.——...

లారీకిందపడి బాలికమృతి

హైదరాబాదు, జన 17

ఈ ఉదయం పాత హైదరాబాదు పాతంలోని షక్కర్‌గంజ్‌లోపాహిబ్రాబేగం అను 8 సంవత్సరాల బాలిక ఒకలారీ క్రిందపడి చనిపోయింది.

జనవరి 19 నుండి 21 తేదీ వరకు
ప్రత్యేక ఉదయపు ఆటలు:
దేవదాసు
(తెలుగు)
తా॥ నాగేశ్వరరావు. సావిత్రి.
ప్రభాత్- హైదరాబాద్

నేటి రాత్రి
విశ్వశాంతి పిక్చర్స్
స్త్రీ జీవితం
(తెలుగు)

తా: పద్మిని, శివాజీగణేశన్, రాగిణి. కన్నాంబ, తంగవేలు, టి. ఆర్. రామచంద్రన్.
కమల్- హైదరాబాద్.
మనోహర్- సికింద్రాబాద్.
ఆటలు: 6-15, 9-30.
కమల్‌లో రేపటి నుండి
"రేచుక్క"
(క్రొత్త ప్రింటు)
—అన్నపూర్ణా విడుదల.

దివాన్ దేవిడి వద్ద
21-1-62 ఆదివారం
ఉ॥ 10-0 గం॥
వేలం అమ్మకం
మేలైన రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, కరుగేటెడ్ టింక్ షీట్లు, ఇనుపకమ్మలు గర్డర్లు మరియు అనేకరకముల నిర్మాణపు వస్తువులు మరియు మిస్ హిల్డా మోడ్ ఎస్టేట్ యొక్క ఆభరణములు ఫర్నిచర్, కాగితాలు, డ్యూరీలు, పైకిళ్ళు. గృహాలంకరణ వస్తువులు ప్రభుత్వ ముద్రణాలయము యొక్క పేపర్ కట్టింగ్ వేలమునకుగలవు.
20-1-62 శనివారం తనిఖీ.
జె. మూసా అండ్ సన్స్
ఫోన్: 5111 ఆక్షనీర్స్

కావలెను
అటవీ ప్రాంతములలోని ఆశ్రమ్ పాఠశాలలలో పని చేయుటకు ఉపాధ్యాయులు మరియు కాంట్రాక్ట్ ఇన్‌స్ట్రక్టర్లు కావలెను. రిటైరయిన వారు కూడా దరఖాస్తులు పంపవచ్చును. దరఖాస్తులు ఆంధ్ర ప్రదేశ్ ఆదిమజాతి సేవక్ సంఘం నెం. 8-5-694/1 న్యూ నారాయణగూడ, హైద్రాబాద్‌కు పంపించవలెను.

ఉ॥ 11-30 కు
ప్రత్యేక ఆటలు:
సత్యజిత్‌రాయ్ వారి
ఉత్తమ చిత్రం
తీన్ కన్య
(ఇంగ్లీషులో ఉపశీర్షికలతో బెంగాలి చిత్రం)
"గురుదేవ్ టాగూర్" పోస్టుమాస్టర్, మణికర్, సమాప్తి ప్రఖ్యాతకథలు.
లిబర్టీ- బషీర్‌బాగ్
ఫోన్ నెం. 32741.

గోలకొండపత్రిక చందారేట్లు
సంవత్సరమునకు ... రు. 27/-
అర్ధ సంవత్సరమునకు ... రు. 14/-
మూడు నెలలకు ... రు. 7/-
ఒక పత్రిక వెల 7 నయా పైసలు.
మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.
మేనేజరు,
గోలకొండ పత్రిక.

మావద్ద దొరకు గ్రంథములు
విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు
శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత
"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము
ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము
(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మిసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే
2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే
భవాని భట్టాచార్య విరచిత
(3) సోమెనీ హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00
చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం
శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00
మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైద్రాబాద్.

4 వ సంయుక్త వారం!

నగరములో అత్యుత్తమ వినోదరస చిత్రమని వేనోళ్ళ పొగడబడుచున్న చిత్రం

ఎన్. వి. టి. వారి:

గులేబకావళి కథ (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, జమున, ముక్కామల, రాజనాల, ఋష్యేంద్రమణి, బాలకృష్ణ, పద్మనాభం, నల్లరామమూర్తి.

ప్రభాత్ - హైదరాబాద్.

అలంకార్ - సికింద్రాబాద్.

ఆటలు: 2-45, 6-00, 9-30

రామా వరంగల్ | శ్రీప్రభాత్ నిజామాబాద్

—విజయ రిలీజ్.

ఉచితము

స్టాక్ అయిపోవుచున్నది త్వరపడండి

అధునాతన స్పాంజీ వస్తువులు

సావ్‌లన్ ప్రొడక్ట్సుయొక్క ఏ రెండు ప్యాకేజీల నైనాకొని "ఉచిత" స్పాంజీని పొందండి.

* సావ్‌లన్ లిక్విడ్
* సావ్‌లన్ క్రీమ్
* సావ్‌లన్ లాసెంజన్
* సావ్‌లన్ బేబీ పౌడర్.

నేడే కెమిస్ట్సు & జనరల్ మర్చంట్స్ నుండి కొనండి

ఐ. సి. ఐ. (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్

డిస్ట్రిబ్యూటర్స్:- శాంతి ఏజన్సీస్

రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

కావలెను

ఈ కార్యాలయములో పనిచేయుటకు తెలుగు కంపాజిటర్లు, ప్రూఫ్ బాయ్‌లు కావలెను. పనిని బట్టి వేతనము ఏర్పాటు చేయబడును.

మేనేజర్

గోలకొండ పత్రిక.

నేటి రాత్రి — నేటి రాత్రి

కన్నీటితో మీ హృదయాలను కదలిస్తూ గానంతో మిమ్ములను మైమరపిస్తూ నాట్యాలతో నవ్వులతో మీకు గిలిగింతలు పెడుతూ సత్యాన్ని నిరూపించేమహత్తర కుటుంబగాథ.

సుఖీభవా వారి:

బికారి రాముడు

తారాగణం: కాంతారావు, పి. నాగభూషణం, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, జి. వరలక్ష్మి, రాజసులోచన, మీనాకుమారి, సీత.

దర్శకత్వం: పాలగుమ్మి పద్మరాజు

సంగీతం: బి. గోపాలం.

సాగర్ హైదరాబాద్ 2-45, 6-15, 9-30 గం॥ | చిత్రా సికింద్రాబాద్ 6-15, 9-30. | మార్కండేయ వరంగల్

—సుందర్ పిక్చర్ సర్క్యూట్ విడుదల.

సంగీత రస సమ్రాట్టు శ్రీ త్యాగరాజు

మహబూబ్‌నగర్‌లో త్యాగరాయోత్సవాల్ని ప్రారంభిస్తూ శ్రీ దేవులపల్లి రామానుజరావు ప్రశంస

(మా విలేఖరి)

మహబూబ్‌నగర్, జన 17

సంగీతములో భక్తిరసాన్ని కలిగించి మానవునికి తన్మయత కలిగించే మహత్తర శక్తిని పెంపొందించిన మహాత్ముడు త్యాగరాజుఅని శ్రీదేవులపల్లి రామానుజరావు ఇచ్చట గత వారములో జరిగిన త్యాగరాయ ఉత్సవాలను ప్రారంభిస్తూ అన్నారు. ఈ ఉత్సవాలు స్థానిక కేంద్ర ప్రాథమిక పాఠశాల ఆవరణములో జనవరి 7, 8, 9 తేదీలలో జరిగినవి. శ్రీ రామానుజరావు ఉత్సవాలనుప్రారంభిస్తూ మహబూబు నగరము మండలము సంగీత సాహిత్యాలను కొన్ని శతాబ్దముల నుండి పోషించుచున్నదనీ కొంతకాలం నుండి సన్నగిల్లిన యీ ఉద్యమమునకు మహబూబునగర పట్టణములో త్యాగరాయఉత్సవాలద్వారా నాంది జరుగుట సంతోషమనీ అన్నారు. త్యాగరాజు మహాత్ములలో అగ్రగణ్యుడు. సంగీతానికి సత్సంప్రదాయమును సృష్టించిన నాదబ్రహ్మ త్యాగరాజు రవీంద్రుడు ప్రకృతిలోని సౌందర్యమును ఉపాసించిన తపస్వి. త్యాగరాజు, సంగీతములోని భక్తిరస సౌందర్యాన్ని ఉపాసించిన మహాయోగి. పిరిడ్డరు మన భారత జాతీయతకు నిస్థాపకులైన మార్గదర్శకులు. త్యాగయ్య తర్వాత తాళ్ళపాక వారి క్షేత్రయ్యపదాలు ఎన్నదగినవని శ్రీ రామానుజరావు వివరించారు. ఆధ్యాత్మికచేత్తర వింద్రుడు గీతాంజలి ద్వారా ప్రపంచానికి జ్యోతిని వెలిగించిన కళా తపస్వి. పద్య రూపములో భక్తి తత్వాన్ని ప్రబోధించినవాడు భాగవత కర్త పోతనామాత్యుడు. సంగీతములో భక్తిరసానికిస్థానమిచ్చిన నాడు త్యాగరాజు ఈ ముగ్గురు ఒకే తెగకు చెందిన మహాత్ములేనని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల కార్యక్రమాను సారము జనవరి 7 వ తేది ఉదయము అయిదున్నర గంటలకు సుప్రభాతము భక్తిరంజనీ కార్యక్రమము శ్రీ యం. వి. యన్. ఆచార్యులగారి బృందముతో గాయించబడినది. ఇందులో శ్రీమతి డాక్టర్ జ్యోతి శ్రీమతి రామలింగేశ్వరరావు గుప్తా, శ్రీ జి. వెంకట రామానుజాచార్యులు, శ్రీ వీణా శ్రీనివాసాచార్యులు, శ్రీ తేరాల సూర్యనారాయణశర్మ పాల్గొన్నారు. 6గంటలనుండి 8గంటల వరకు సంగీత పతాక ప్రతిష్ఠపతాక వందనము త్యాగరాయ పూజా హారతి జరుపబడినవి. 9 గంటలకు విశ్వకవి రవీంద్ర ఉత్సవాలతో మహాత్యాగరాయ ఉత్సవప్రారంభము గావింపబడినది. 10గంటలకు ఈపున గండ్లరత్నయ్యగారి బృందము వారి నాదస్వరకచేరి జరిగినది. తర్వాత పి. వరలక్ష్మి, బి, కమలాదేవి, మల్లాది అన్నపూర్ణ, బి.కె. శారద, పి. సుభద్రమ్మ త్యాగరాయ సంగీత పంచరత్నాలను గానంచేశారు.

11 గంటలకు తెరాలసూర్యనారాయణశర్మగారి భక్తపోతన హరికథా కాలక్షేపము జరిగినది. తర్వాత చక్రవర్తుల పీఠాంబరాచార్యుల గాత్రం జరిగినది. మధ్యాహ్నము 3 గంటల నుండి 4 గంటలవరకు నాదస్వరకచేరి జరుపబడి వ్యాసం చెన్నకిష్టమ భాగవతర్ గారిచే భగవద్గీత బుర్రకథ చెప్పబడినది. సాయంకాలము 6గంటలకు స్వామివారి పూజానంతరము గొట్టిముక్కుల కృష్ణమూర్తి కావ్యగానము జరిగినది. రాత్రి 8 గంటలకు టి.టి, సీత గాత్ర కచేరి జరిగినది. ఈ గాత్ర కచేరిలో దాదాపు ఆరు వందల మంది ప్రజలు పాల్గొన్నారు. రాత్రి 11 గంటలకు తెల్లాకుల వెంకటేశ్వర గుప్తచే యోగివేమన్న హరికథ చెప్పబడినది.

మరువాడు జనవరి 8వతేదిఉదయం 9 గంటలకు సుప్రభాత భక్తిరంజనీ కార్యక్రమములతో త్యాగరాయ స్వామి పూజా హారతి మహామంత్రపుష్పములుజరిగినవి. ఉదయం 8గంటలకు డి. సులోచనాదేవి గాత్ర కచేరి జరిగినది. 10 గంటలకు పరికూటి జయమ్మగారి శ్రీశైల మాహాత్మ్యము అను హరికథా కాలక్షేపము జరిగినది. సాయంకాలము 6 గంటలకు స్వామి వారి పూజానంతరము భగవద్గీతబుర్రకథ, సి.నారాయణరెడ్డి కావ్యగానము జరిగినవి. రాత్రి 9 గంటలకు సంగీత క్షీరసాగర, ఉప్పలపాటి వెంకయ్య గానము జరిగినది. రాత్రి 11గంటలకు లంకా వెంకటసుబ్బయ్యగారిచే త్యాగరాయచరిత్ర హరికథ చెప్పబడినది. మూడవరోజు జనవరి 9వతేదీఉదయం స్వామివారి పూజానంతరం ఉదయం 8 గంటలకు యం. సీతారామానుజాచార్యులచేత గాత్ర కచేరి గావించబడినది. పరికూటి జయమ్మగారిచే శ్రీకృష్ణతులాభారం హరికథా కాలక్షేపం జరిగింది. సాయంకాలము 6గంటలకు గుండుమళ్ళ రామ్‌రావు వకీలు అధ్యక్షతలో విశ్వకవి రవీంద్ర శతజయంత్యుత్సవ సభా కార్యక్రమము ప్రారంభించబడినది. జిల్లావిద్యాశాఖాధికారి శ్రీభానుమూర్తి. పి.నరసింహారావు వకీలు దైల్యాన్ సాహెబ్ రవీంద్రుని గొప్పతనాన్నిగూర్చి ప్రసంగించారు. ఈసందర్భములో స్థానికకవులైన శ్రీవెంకటేశ్వర్లు విజయ రాఘవాచార్యులు రవీంద్రునిగూర్చి కావ్యగానము చేశారు. ఈకార్యక్రమానంతరము భగవద్గీత బుర్రకథ చెప్పబడినది. రాత్రి 9 గంటలకు పండిత హరిదాసహంస హరికథాకేసరి బిరుదాంకితులైన పాతూరి మధుసూదనరావు భాగవతర్ గారిచే భక్త నామదేవు హరికథ చెప్పబడినది. ఈమూడురోజుల కార్యక్రమములో సంగీత సాహిత్య వాద్య కళాకారులు యాభైమంది వరకు పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి పండితునకు ఉత్సవ కమిటీ అధ్యక్షులు పత్నీయుతులై వేదికపైనశాలువలు కప్పినారు. ఉత్సవము నిర్వహించుటలో డాక్టర్ ఎ. పి. కేశవులుగారిశ్రద్ధ ప్రశంసించదగినది- మూడు మాసములనుండి వ్యాసం చెన్నకిష్టమ భాగవతర్‌గారు, డాక్టర్ కేశవులుగారు నిద్రాహారాలుమాని నిర్విరామంగా కృషిచేశారు. అష్టగ్రహ కూట దోషనివారణార్థము నవగ్రహ జపములు హోమములు, పూర్ణాహుతి మొదలగు వైదిక సంప్రదాయ యజ్ఞము జరిగినది.

రాకపోకలు

ప్రజాశిక్షా శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి జనవరి 25వ తేదీన మహానంది అటవీ ప్రాంతాన్ని సందర్శించిన తర్వాత ఆరోజు సాయంత్రం 8 గంటలకు సంధ్యాలలో బయలుదేరి రాత్రి 10 గంటలకు హైద్రాబాదుకు చేరుకుంటారు.

ఆర్థిక న్యాయశాఖామంత్రిశ్రీ కె. బ్రహ్మానందరెడ్డి జనవరి 19వ తేదీ ఉదయం 11 గంటలకు విమానములో విశాఖపట్నం వెడతారు. ఆయనద్వారపూడి, మందపేట, రాజమండ్రి విజయవాడలకు కూడా వెడతారు. ఆయన గుంటూరు జిల్లాలో కూడ పర్యటించి 25వతేదీన ఉదయం 5-25 గంటలకు హైద్రాబాదుచేరుకుంటారు.

నవరించిన కార్యక్రమం ప్రకారం ఎక్సైజు, లఘుపరిశ్రమలశాఖామంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ జనవరి 18వతేదీ సాయంత్రం 3 గంటలకు బయలుదేరి నాగార్జునసాగర్ వెళుతారు. కిష్టాపురం, వెల్మనేడు, ఇప్పర్తి, కొత్తలాపురం, గుజ్జ, చెల్మడ, నర్వేల్, పుట్టపాక, వెల్మకన్నె, కొండాపురం, తెరటపల్లి, ఘట్టుప్పల్, నల్గొండ మోతుకూరు (రామన్నపేట తాలూకా) లలో పర్యటించి జనవరి 20వ తేదీన రాత్రి 11-30 గంటలకు హైద్రాబాదుకు చేరుకుంటారు.

శ్రీ లక్ష్మణ్ తిరిగి జనవరి 26వ తేదీన ఉదయం 6గంటలకు బయలుదేరి చౌటుప్పల్, గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి, పలిగొండ, గోకారం, వంకుడుపల్లి, చిన్నకొండూరు, నారాయణపురం, ఘట్టుప్పల్, కొంపల్లి, మునుగోడు: చండూరులలో పర్యటించి ఆదేరోజు రాత్రి 12 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

—...

కాంగ్రెసు అభ్యర్థులకు సూచన

హైద్రాబాద్, జన 17

కాంగ్రెస్ అభ్యర్థులకు కాంగ్రెసు పార్టీ చిహ్నం "రెండెద్దులు కాడి" కేటాయించబడుతుంది గనుక పార్లమెంటుకు గాని., శాసనసభకు గాని నామినేషన్‌లను దాఖల్ చేయు కాంగ్రెసుఅభ్యర్థులు చిహ్నము లేనివారాలో ప్రభుత్వమువారితెలియజేయ నక్కరలేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు ఒక పత్రికా ప్రకటన చేశారు.

—...

హిందూస్తానీ సంగీతంపై గోష్ఠి

హైద్రాబాద్, జన 17

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు హైద్రాబాద్‌లోనిరవీంద్ర భారతిలో 1962 ఫిబ్రవరి 3 వ తేదీ నుంచి 6 వ తేదీవరకు హిందూస్తానీ సంగీతంపై గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు.

...—

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేటి ఉదయము 8 గంటలకు నిజామాబాద్

సహకార చక్కెర ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారు. సాయంత్రము 5 గంటలకు నిజామాబాద్‌లో పౌరసన్మాన సభకు హాజరవుతారు. జనవరి 19వ తేదీ సాయంత్రము బయలుదేరి తిరిగి న్యూఢిల్లీకి వెడతారు.

ఆంధ్రప్రదేశ్ బార్‌కౌన్సిల్ పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, జనవరి 17

ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ 1961 నవంబర్ లో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నంబర్లు దిగువ నియబడినవి:

రెండు పార్టులలో ఉత్తీర్ణులైన వారు

2 3 6 8 నుండి 12 15 నుండి 17 20 21 23 నుండి 26 28 29 31 35 నుండి 42 45 నుండి 48 52 55 నుండి 58 62 65 67 69 నుండి 73 76 నుండి 78 80 81 84 నుండి 86 88 90 94 96 98 101 103 నుండి 107 109 నుండి 112 114 118 122 124 126 128 నుండి 130 132 నుండి 134 138 నుండి 142 145 నుండి 147 149 నుండి 153 155 నుండి 157 161 162 165 నుండి 167 169 171 172 174 176 నుండి 181 183 నుండి 187 189 నుండి 191 195 197 198 200 నుండి 202 205 207 నుండి 209 212 నుండి 216 218 219 221 నుండి 225 227 నుండి 233 234 236 నుండి 239 241 243 245 246 248 నుండి 252 254 నుండి 261 263 నుండి 265 271 274 275 277 నుండి 280 282 నుండి 290 294 నుండి 312 314 315 319 322 324 326 నుండి 328 330 నుండి 338 340 343 345 350 356 359 360 366 368 370 371 374 నుండి 380 396 398 నుండి 399.

పార్టు-1- సివిల్

5 7 18 22 30 32 34 43 44 49 50 54 61 64 66 68 74 79 82 83 87 89 91 నుండి 93 95 97 108 115 119 నుండి 121 123 127 131 135 137 175 193 196 203 211 217 226 240 267 270 273 291 293 313 316 320 325 329 341 355 357 358 365 382 384 397 400.

పార్టు 2-క్రిమినల్

27 33 51 63 75 99 117 144 148 160 164 235 266 318 321 346 348 352 364 372 385 నుండి 595.

మొదటిర్యాంకు:289:శ్రీవి.సూర్యనారాయణరాజు, (ఆంధ్రప్రదేశ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ క్రింద అప్రెంటిస్) శ్రీమతి, శ్రీ జి. సత్యనారాయణరాజు (గుంటూరు) బహుమానానికి అర్హుడుగా ప్రకటింపబడ్డాడు.

రెండవ: ర్యాంకు 181 శ్రీ ఎమ్. ఎమ్. ఎమ్. ఎమ్. రామకృష్ణ చౌదరి (ఖమ్మం అడ్వొకేట్ శ్రీ కె. చంద్రశేఖర గుప్త క్రింద అప్రెంటిస్).

బార్ కౌన్సిల్ పరీక్షలు 1962 మార్చినెలలో హైద్రాబాదులో నిర్వహింపబడును. పరీక్షలో కూర్చోదలచిన అభ్యర్థులు జనవరి 25 లోగా దరఖాస్తుఫారాలను, 25 రూపాయల చాలాన్‌తో జతపరచి బార్ కౌన్సిల్ కార్యాలయంలో దాఖలుచేయాలి. రు. 5 అపరాధరుసుంతో జనవరి 31 వరకు దరఖాస్తులు స్వీకరించబడును. పరీక్ష తేదీలు, సమయం, స్థలం తర్వాత ప్రకటించబడును. దరఖాస్తుఫారాలను బార్ కౌన్సిల్ కార్యాలయం నుండి పొందవచ్చును.

అడ్వొకేట్స్ చట్టము మూడవ అధ్యాయము క్రింద అడ్వొకేట్లుగా నమోదు కాదలచినవారు ప్రతివారం బుధవారంసాయంత్రం 3గంటలలోగా లాడిగ్రీ(ప్లైప్ కాపీతోసహా), మెట్రిక్యులేషన్ సర్టిఫికేటు. రు. 250 జమకట్టినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైద్రాబాదునుండి రసీదు, రెండు కాథరెక్టర్ సర్టిఫికెట్లు (ఇద్దరు అడ్వొకెట్లనుండి) బార్ కౌన్సిల్ కార్యాలయములో దాఖల్ చేయాలి. సర్టిఫికేట్ మొదలైనవి దాఖలు చేసిన ఒక వారము తరువాత వచ్చు సోమవారం కమిటీ ముందు ఉంచబడును. ఆ తరువాత అన్ని సర్టిఫికెట్లు క్రమముగా నున్న నమోదు చేయు తేది. సమయం నోటీసు బోర్డుపై ప్రకటింపబడును.

—

కేంద్ర ప్రభుత్వ ఆదాయం

రు. 85 కోట్లు పెరుగుదల

న్యూఢిల్లీ, జన 17

భారతప్రభుత్వానికి వివిధ పద్దుల మూలముగా 1961-62 ఆర్థిక సంవత్సరపు మొదటి ఎనిమిది నెలలలోనూ రు. 594.97 కోట్లవరకు శిస్తు వసూలు అయింది. ఇందులో రు. 79.46 కోట్లు 1961 నవంబరు మాసములో వసూలు చేశారు. లోగడ 1960-61 ఆర్థిక సంవత్సరపు మొదటి ఎనిమిది నెలల్లో రు. 509.60 కోట్లు, 1960 నవంబరు మాసంలో రు. 66.87 కోట్లు వసూలు చెయ్యడం జరిగింది.

న్యూస్‌ప్రింటు

(మొదట పేజీ తరువాయి)

న్యూస్ ప్రింటు వ్యాపారులూ, వాడకందార్లూ తాము సేకరించిన న్యూస్ ప్రింటూ, విక్రయించిన లేక వాడుక చేసిన న్యూస్‌ప్రింటు గురించి సరైన లెక్కలు వుంచాలి. ఈఉత్తర్వు అమలులోకి వచ్చిన తేదీ నుంచి ఒక నెల లోపుగా తమ వద్ద మొదటా చివరా నిలవవున్న న్యూస్ ప్రింటును గురించి కంట్రోలరు నిర్దేశించిన గడువులకు ఒక రిటర్నును కంట్రోలరుకు పంపాలి.

న్యూస్ ప్రింటు సేకరణ, విక్రయాలకు సంబంధించిన సమాచారం కంట్రోలరు ఎవరి వద్ద నుంచియైనా కోరవచ్చును. అందుకు సంబంధించిన లెక్కలను, యితర వివరాలనూ తనిఖీచేసే అధికారం ఆయనకువున్నది.

నేపా మిల్సు ఉత్పత్తిచేసిన న్యూస్ ప్రింటు సేకరణ, వాడకాలకు, 200 కిలో గ్రాములకు ఏ ఒక దఫా మించకుండా వుంటే లేక ఒక వాడకందారు నుంచి మరొక వాడకందారుకు న్యూస్ ప్రింటు అప్పుగా యిస్తే ఈ ఉత్తర్వు వర్తించదు. అయితే ఆ విధముగా బదిలీచేసినట్లు 30 రోజులలోగా కంట్రోలరుకు తెలియ పర్చాలి. వాడకందార్లు రద్దు న్యూస్ ప్రింటు అమ్మితే వానికి కూడా యిది వర్తించదు.

అదనపు న్యూస్ ప్రింటు

దేశంలో న్యూస్ ప్రింటు కేటాయింపుల విషయంలో తమ నిర్ణయాలను వెల్లడిస్తూ ప్రభుత్వం ముఖ్యమైన ఒక దిగుమతి వాణిజ్య కంట్రోలు ఉత్తర్వును కూడా జారీ చేసింది. విదేశ మారకపు పరిస్థితి దృష్ట్యానూ, అన్ని యూనిట్ల వార్తా పత్రికలకు న్యూస్ ప్రింటు సమానముగా లభించేట్లు చేసే దృష్టితోనూ, 1962 ఏప్రిల్ నుంచి దినపత్రికలకు సర్క్యులేషను పెరుగుదల కారణంగా అదనపు న్యూస్ ప్రింటును కేటాయించడం సాధ్యంకాదని ప్రభుత్వం నిర్ణయించింది.

సుమారు 10 వేల ప్రతులకు మించిన సర్క్యులేషనుగల దినపత్రికల విషయంలో 1961 లో నర్టిఫై చేసిన సగటు సర్క్యులేషనుకు పైన 10 శాతానికి మించని పెరుగుదలను అనుమతిస్తారు. సగటు సర్క్యులేషను పదివేల ప్రతులకు తక్కువగా వున్న దిన పత్రికలకు 25 శాతానికి మించకుండా అనుమతించబడుతుంది.

ఎన్నికల సందర్భంగా [1961 డిసెంబరు నుంచి ఫిబ్రవరి 62 వరకూ] సర్క్యులేషనులో వచ్చే తాత్కాలిక పెరుగుదలను తట్టుకునేందుకు న్యూస్ ప్రింటుకై వార్తా పత్రికల నుంచీ, తదితర పత్రికల నుంచీ వచ్చే అభ్యర్థనలను ప్రత్యేక ప్రాతిపదికపై పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కొత్త పత్రికలు

కొత్త వార్తా పత్రికలకు న్యూస్ ప్రింటు కేటాయింపునకు సంబంధించి యిప్పటి రెడ్‌బుక్‌లో పుటల గరిష్ఠ పరిమితిని సూచించారు. అట్టి దిన వార్తా పత్రికలకు న్యూస్ ప్రింటు కేటాయించేందుకు పుటల గరిష్ఠ పరిమితి 8. విదేశ మారక ద్రవ్యంకొరత వల్ల, కొత్త దైనిక వార్తా పత్రికలకు కూడా యిప్పుడున్న దిన పత్రికలకు వలెనే, పరిమితి లేకుండా న్యూస్ ప్రింటును కేటాయించడం సాధ్యం కాదని భావించబడింది. కొత్త దిన వార్తా పత్రికలకు మొదటి మూడు నెలలలోనూ నేపా న్యూస్ ప్రింటు మాత్రమే సప్లయి చేయాలని, అవసరమైతే అదనపు న్యూస్ ప్రింటును మొదటి సంవత్సరంలో తక్కిన తొమ్మిది నెలలలోనూ సప్లయి చేయాలనీ నిర్ణయించబడింది. మొదటి మూడు నెలలలోనూ 10 వేలప్రతుల గరిష్ఠ పరిమితికి మించి సర్క్యులేషనులో కానవచ్చిన పెరుగుదలను బట్టి అదనపు న్యూస్ ప్రింటు సప్లయి చేస్తారు. అయితే, సర్క్యులేషను పెరుగుదల గరిష్ఠ పరిమితి మొదటి మూడు నెలలలో సగటు సర్క్యులేషనుపైన 25శాతానికి మించరాదు.

రెండవ సంవత్సరంలోనూ, ఆ తరువాతి సంవత్సరాలలోనూ కొత్త వార్తా పత్రికలకు కూడా యిప్పటి వార్తా పత్రికల న్యూస్‌ప్రింటు కేటాయింపునకు సంబంధించి వర్తించే నియమాలనే వర్తింపచేస్తారు. అయితే న్యూస్ ప్రింటు కేటాయింపునకు సంబంధించిన సర్క్యులేషనులో పెరుగుదల గరిష్ఠ పరిమితి అంతకు ముందు సంవత్సరం నాటి సర్క్యులేషనుపైన 10 శాతం.

ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీల చట్టం నిర్వహణ

డిసెంబరు మాస వ్యవహారాల సమీక్ష

హైదరాబాద్, జన 17

విశాఖ ముపీస్ లిమిటెడ్ అనే ఒక పబ్లిక్ కంపెనీ, మరో రెండు ప్రయివేటు కంపెనీలు మొత్తం రూ. 7,50,000/-ల అనుమతించిన మూలధనంతో 1961 డిసెంబరు మాసంలో రిజిస్టరు చెయ్యబడ్డాయి. ఈ నెలలో వాటుగు పబ్లిక్ కంపెనీలు - "ఏస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ, సౌత్ ఇండియన్ ఐలేబొరేటరీ లిమిటెడ్ కంపెనీ, శ్రీ సూర్యనారాయణ స్పిన్నింగు అండ్ వీవింగ్ మిల్సు, హైదరాబాద్, సికింద్రాబాద్ కలప వర్తకుల సంఘం (లాభం ఆపేక్షించని సంఘం) లిక్విడేటు చెయ్యబడ్డాయి. మూడు ప్రయివేటు కంపెనీల పేర్లు రిజిస్టర్ నుంచి కొట్టివేశారు. ఒక ప్రయివేటు కంపెనీ 1960 సంవత్సరపు కంపెనీల (సవరణ) చట్టం, 43 ఏ సెక్షన్‌లోని నిబంధనల దృష్ట్యా పబ్లిక్ కంపెనీ అయింది. రిజిస్ట్రీకు శాసన సంబంధమైన పత్రాలు పంపకపోయినందుకుగాను మూడు కంపెనీలు, వాటి డైరెక్టర్లు / లిక్విడేటర్‌పై కోర్టులో అయిదు కేసులు పెట్టడం జరిగింది.

—...

విద్యార్థులకు ఆర్థిక సహాయం

హైదాబాదు జిల్లా పరిషత్తుచే రు. 16 వేల మంజూరీ

హైద్రాబాద్, జన 17

హైద్రాబాదు జిల్లా పరిషత్తు 4 (బి) వ స్థాయీ సంఘం సమావేశము జనవరి 12వ తేదీన జరిగింది. సాంఘిక సంక్షేమ విషయాలకు సంబంధించిన యీ స్థాయీ సంఘం, విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసే నిమిత్తం వివిధ పంచాయతీ సమితులకు రు. 16,000ల మొత్తం మంజూరు చేసింది. జంట నగరాలలోని పాఠశాలలకు మరో రూ. 1,140 ల మొత్తాన్ని కూడా యీ సంఘం మంజూరు చేసింది.

రాజేంద్రనగర్, మొమిన్‌పేట, వర్గీ బ్లాకులకు చెందిన 12 మంది బీద రయితులకు వ్యవసాయపనిముట్లనూ, ఎడ్లను కొనుక్కోటానికై రూ. 3,400 లను కూడా ఈ సంఘం మంజూరు చేసింది.

పోతే 24 మంది బీద హరిజనులకై ఇండ్లు నిర్మించటానికి మంజూరీ ఇవ్వటంతోపాటు నిమ్నజాతుల విద్యార్థులకు స్కాలర్ షిప్పుల క్రింద సుమారు రు. 2 లక్షల మొత్తాన్నికూడా కమిటీ మంజూరు చేసింది. ఇందుకొరకు ఇది వరకే రూ. 3 న్నర లక్షలు మంజూరు చేయటం జరిగింది.

హరిజనులకు స్కాలర్ షిప్పులుఇవ్వటానికి మంజూరు చేసిన మొత్తము సరిపోదు కాబట్టి మరో రూ. 2 న్నర లక్షల మొత్తాన్ని మంజూరు చేయటానికై ప్రభుత్వాన్ని అభ్యర్థించటానికి సంఘంవారు తీర్మానించారు- క్రైస్తవ మతం పుచ్చుకున్న హరిజన విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వటానికి రూ- 10,000 ల మొత్తాన్ని కూడా సంఘం మంజూరు చేసింది-

సావలోన్ ఉత్పత్తుల ప్రచారం

హైద్రాబాద్, సికింద్రాబాదులలో నేటినుండి 24 వరకు

హైద్రాబాద్, జన 17

అంటువ్యాధుల వ్యాప్తికి ప్రధాన కారణం క్రిములు. క్రిమిసంహారకాల ఉత్పత్తిలో పేరెన్నికగన్న ఇండియన్ కెమికల్ ఇండస్ట్రీస్ వారు మార్కెట్‌లోకి ప్రవేశపెట్టిన వాళ్లు సావలోన్ ఉత్పత్తుల ప్రచారానికై ఈనెల 18 వ తేదీ నుండి 24 వరకు ఆంధ్రప్రదేశ్ రాజధానిలో సావలోన్ వారాన్ని జరుపుతున్నారు. ఈ సందర్భంగా తమఉత్పత్తుల నమూనాలప్రదర్శించే ఊరేగింపును, కొన్ని ప్రధాన క్లబ్‌లద్వారా తమ శాంపిల్సు పంపకాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

ఈ వారోత్సవ సందర్భంగా సికింద్రాబాద్ పర్సీస్ హోటలులో ఏర్పాటు చేయబడిన కార్యక్రమానికి పలువురు డాక్టర్లు, పత్రికా ప్రతినిధులు హాజరయినారు. మద్రాసులోని యీ కంపెనీ ప్రతినిధి శ్రీ హెచ్.సి. దివాన్ అతిథులకు స్వాగతం చెబుతూ తమ ఉద్యమపు తొలిదశ అనగా డాక్టర్లలో సావలోన్ ఉత్పత్తుల ప్రచారం ఇది వరకే పూర్తిఅయిందని ఇప్పుడు వాడకందార్లయిన ప్రజాబాహుళ్యంలో ప్రచారం చేయ సంకల్పించబడిన దని వివరించారు. ఈనెల 24 వ తేదీన ఎగ్జిబిషన్ మైదానంలో జరిగే శిశు ప్రదర్శనంలో 50 మంది శిశువులకు ఐ.సి.ఐ. వారు బహుమతుల పంచిపెడతారని 1. సావలోన్ యాంటిసెప్టిక్ లిక్విడ్, 2. సావలోన్ లేబీ పౌడర్, 3. సావలోన్ యాంటిసెప్టిక్ క్రీమ్, 4 సావలోన్ లాసెన్‌జన్‌లో ఏరెంటినయినా కొన్నవారికి స్పాంజి బహూకరించబడుతుందని చెప్పారు.

తొలుత ఈకంపెనీ డిస్ట్రిబ్యూటర్సు శాంతి ఏజన్సీస్ సికింద్రాబాద్ పార్టనర్ రామకృష్ణ, హైద్రాబాద్‌లోని ఐ.సి.ఐ, ప్రతినిధి మాంచేరో అతిథులకు స్వాగతం చెప్పారు.

—

ముషీరాబాద్ నుండి స్వతంత్ర పార్టీ పోటీ

ఆసిఫ్‌నగరు, సుల్తాన్ బజార్లనుండి స్వతంత్ర అభ్యర్థులు

హైద్రాబాద్, జన 17

ఆంధ్రప్రదేశ్ పాప్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ పి. వాసుదేవ్ ఆసిఫ్‌నగర్ నియోజకవర్గంనుండి స్వతంత్ర అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ కె. కిశోరుదత్ స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా ముషీరాబాదు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు.

స్వతంత్రపార్టీ మద్దతుతో సుల్తాన్ బజారు నియోజకవర్గం నుండి అడ్వొకేట్ శ్రీ కేశవరావు అమ్నాన్‌పూర్కర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు కూడా నేడు ప్రకటించబడింది.

ప్రకటన

గోపిశెట్టి కిష్టయ్య కుమారుడు వెంకటేశం 20 సంవత్సరముల వయస్సు కలిగి నలుపు రంగులో సుమారు 4 అడుగుల ఎత్తులో ఉంటాడు. 4 రోజుల నుండి కనిపించటలేదు. ఎవరైనను అతనిని గుర్తించి ఈ క్రింది చిరునామాకు తెచ్చినగాని లేదా తెలియచేసినగాని అట్టివారికి వందల రూపాయలలో బహుమానము ఇవ్వగలము

గోపిశెట్టి కిష్టయ్య
ఎద్దుమైలారం,
సంగారెడ్డి తాలూకా
మెదక్ జిల్లా.

ఇట్లు
గోపిశెట్టి శ్రీనివాస్

ఇంటి నెం. 18-8-419 ఫీల్‌ఖానా
హైద్రాబాద్.

అన్ని కాలాలకు సరిపడిన ఉత్తమ టెక్నికలర్ చిత్రం

రాజ్‌కమల్స్ - శాంతారాం వారి

త్రి

రాజకమల చిత్ర

"అభిజ్ఞాన శాకుంతలమ్" ఆధారంగా నిర్మించబడినది.

నటీనటవర్గం: సంధ్య, వి. శాంతారాం, రాజశ్రీ శాంతారాం.

బసంత్ హైద్రాబాద్. ఫోన్: 34472 | ప్లాజా సికింద్రాబాద్. ఫోన్: 78655

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

ఉన్నత తరగతులకు ఎడ్వాన్స్ బుకింగ్ గలదు—ఫ్రీ పాసులు చెల్లవు.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printingpress Hyderabad AP